జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ రాష్ట్రంలో పలు విభాగాల్లో పనిచేయుటకు
జిల్లా స్టాఫర్లు
నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు
మండల రిపోర్టర్లు
ఆసక్తి, అనుభవం గల వారు సంప్రదించగలరు
సంప్రదించండి
77801 85674

RNI NO.TGTEL/25/A5224
# జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ రాష్ట్రంలో పలు విభాగాల్లో పనిచేయుటకు
జిల్లా స్టాఫర్లు
నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు
మండల రిపోర్టర్లు
ఆసక్తి, అనుభవం గల వారు సంప్రదించగలరు
సంప్రదించండి
77801 85674

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 212 గురువారం, ఆగస్టు 20 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

## జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీలో

# భారీ నిధుల గోల్‌మాల్

- అధికారుల చేతివాటం... సొంత ఖాతాల్లోకి సర్కారు సొమ్ము
- 2024-25 రాష్ట్ర ఆడిట్ నివేదికలో బట్టబయలైన విస్తుపోయే నిజాలు



Code 12

13)MISAPPROPRIATION – SELF CHEQUES BY SPECIAL GRADE SECRETARY-NEEDS IMMIADATE ACTION RS:5803740/-

During the audit of AMC Jangaon accounts, it was observed that S. Srinivas, Special Grade Secretary, had drawn thirteen self-cheques from the AMC's bank account and credited the proceeds into his personal Savings Bank Account No. 62508126051. The total amount thus withdrawn is ₹58,03,740.

SELF CHEQUE DRAWN BY S.SRINIVAS SPECIAL GRADE SECRETARY AMC JANGAON -AMOUNT HELD UNDER OBJECTION

| SL NO | NAME OF THE SECERTARY | CREDITED IN ACCOUNT NUMBER | AMOUNT |
|---|---|---|---|
| 1 | S SRINIVAS | 62508126051 | 528322 |
| 2 | S SRINIVAS | 62508126051 | 488654 |
| 3 | S SRINIVAS | 62508126051 | 587168 |
| 4 | S SRINIVAS | 62508126051 | 129935 |
| 5 | S SRINIVAS | 62508126051 | 129935 |
| 6 | S SRINIVAS | 62508126051 | 201225 |
| 7 | S SRINIVAS | 62508126051 | 380830 |
| 8 | S SRINIVAS | 62508126051 | 359656 |
| 9 | S SRINIVAS | 62508126051 | 239728 |
| 10 | S SRINIVAS | 62508126051 | 663663 |
| 11 | S SRINIVAS | 62508126051 | 1238010 |
| 12 | S SRINIVAS | 62508126051 | 703759 |
| 13 | S SRINIVAS | 62508126051 | 152855 |
| | TOTAL | | 5803740 |

Violation of Agricultural Market Committee (Accounts) Rules, 1969 – Rule 13 & 15.Market Committee funds shall be drawn from the bank only for authorized purposes and paid directly to the concerned parties. Withdrawal of funds in the name of the Secretary and crediting to his personal account is expressly prohibited. Contravention of T.G. Financial Code Vol-I, Rule 5 & Rule 16.Public money must be kept in the Government/Committee account and cannot be diverted for personal custody or utilization.Self-cheques for large sums without immediate, specified, and authorised disbursement constitute temporary misappropriation of public funds. Breach of Section 33(1) & (2) of the T.G. Agricultural Markets Act, 1966.All receipts and expenditure must be strictly in accordance with the sanctioned budget and for market committee purposes only.

Drawing huge amounts aggregating ₹58,03,740 through self-cheques and depositing them in a personal bank account is a grave financial irregularity amounting to misappropriation of AMC funds. Such action undermines financial discipline, bypasses internal checks, and exposes public funds to misuse.Immediate recovery of ₹58,03,740 along with penal interest from S. Srinivas.Disciplinary action under CCA Rules for gross misconduct, dishonesty, and misappropriation.

EXCESS PAYMENT- EXCESS PAYMENT OF FAMILY PEN
UNA W/O LATE SRI G.SATHYANARAYANA, SUPERVIS
EGULARITY – RECOVERY TO BE MADE RS:2149979/-

During the course of audit on the accounts of AMC Jangaon observed that the irregular payment of enhanced family pension Sri G. Sathyanarayana, Supervisor, reported in the Audit Repor not been rectified.

As already pointed out in the previous audit, enhanced family up to 31.07.2017, after which reduced family pension should hav Executive Authority continued to pay enhanced family pension in v )(a) of the Telangana Revised Pension Rules, 1980.

- Amount pointed out in 2023–24 audit report: ₹ 16,01,575
- Further excess paid during 2024–25: ₹ 5,48,404
- Total excess amount to be recovered: ₹ 21,49,979

As per the Rule 50(7)(a), Telangana Revised Pension Rules, 1 ion shall be payable only for the period prescribed (7 years from of 67 years, whichever is earlier).Rule 9 of T.G. Financial Code cer is responsible for ensuring payments are in strict conformi payments shall be recovered from the payee. Government of Telar nce (Pension-I) Department , Mandates recovery of overpayments

The continued payment of enhanced family pension despite audit ob s gross negligence by the Executive Authority in safeguarding AM tion of financial discipline and has caused avoidable loss to the Ma

nmediate recovery of ₹ 21,49,979 from Smt. G. Aruna by deducti y pension in suitable instalments, crediting the same to AMC fund nsibility on the officers/officials who failed to implement previous nmendations, and initiation of action under CCA Rules.Furnishing



AUDIT REPORT
ON THE
ACCOUNTS OF
AGRICULTURAL
MARKET COMMITTEE,
**JANGAON,**
DISTRICT JANGAON
FOR THE YEAR
2024-25

STATUS OF AUDIT OBJECTIONS :

(17) Number of Objections involving a sum of Rs.8157631=00 are pendi settlement category-wise as mentioned in the following proforma.

| Sl.No. | Year | Code of Objection | Total No.of Objections | Total Amount (Rs.) |
|---|---|---|---|---|
| 1 | 2024-25 | 01 | 01 | 0 |
| 2 | 2024-25 | 09 | 09 | 163349 |
| 3 | 2024-25 | 11 | 01 | 0 |
| 4 | 2024-25 | 12 | 2 | 5823630 |
| 5 | 2024-25 | 13 | 02 | 2170652 |
| 6 | 2024-25 | 18 | 02 | 0 |
| TOTAL | | | 17 | 8157631=00 |

RECEIPTS AND CHARGES

During the year, the Total RECEIPTS are Rs. 112893891=00 and Tota CHARGES are Rs. 50022769=00 respectively.

**హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం**

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) అవినీతికి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందా? రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధి కోసం వెచ్చించాల్సిన నిధులు పక్కదారి పడుతున్నాయా? అంటే తాజా రాష్ట్ర ఆడిట్ శాఖ నివేదిక అవుననే సమాధానం ఇస్తోంది 2024–25 సంవత్సరానికి గాను జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ లావాదేవీలపై జరిగిన ఆడ టోలో దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగుచూశాయి. లక్షల్లో ప్రజాధనం ఏకంగా అధికారుల సొంత ఖాతాల్లోకి మళ్లగా, కోట్ల రూపాయల నిధులు కనీస నిర్వహణ లోపంతో మూలపడ్డాయి. ఆడిట్‌నివేదికబయటపెట్టినభారీకుంభకోణం వివరాలు మీకోసం.

**సెక్రటరీ చేతివాటం... సొంత ఖాతాలోకి రూ. 58 లక్షలు!**

జనగామ ఏఎంసీలో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీగా పనిచేస్తున్న ఎస్. శ్రీనివాస్ ఏకంగా మార్కెట్ కమిటీ నిధులను తన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించడం ఈ నివేదికలో అత్యంత సంచలనాత్మక అంశం . ఆడిట్ అధికారుల తనిఖీల్లో, సెక్రటరీ 13 'సెల్ఫ్ చెక్కుల' ద్వారా సుమారు రూ. 58,03,740లి లను డ్రా చేసి తన సొంత సేవింగ్స్ ఖాతా (ఖాతా నెం. 62508126051)లో జమ చేసుకున్నట్లు ఆధారాలతో సహా పట్టుబడింది . మార్కెట్ కమిటీ (అకౌంట్స్) రూల్స్, 1969 ప్రకారం నిధులను సొంత ఖాతాల్లోకి మళ్లించడం తీవ్రమైన ఆర్థిక నేరం మరియు నిబంధనల ఉల్లంఘన. ఈ నిధులను వడ్డీతో సహా రికవరీ చేయాలని, బాధ్యుడైన సెక్రటరీపై సీసీఏ నిబంధనల ప్రకారం తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆడిట్ అధికారులు స్పష్టం చేశారు

**వసూలైన ఫీజులు సైతం స్వాహా**

కేవలం చెక్కుల ద్వారానే కాకుండా, మార్కెట్ ఫీజు కలెక్షన్ మిషన్ల ద్వారా వసూలైన నగదును కూడా పక్కదారి పట్టించారు. మిషన్ల ద్వారా వసూలు అయిన సుమారు రూ. 19,890లి లను కనీసం మార్కెట్ కమిటీ 'డే బుక్' లేదా 'క్యాష్ బుక్'లో నమోదు చేయకుండా అక్రమాలకు పాల్పడ్డారు . ఇది అంతర్గత నియంత్రణ లోపాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోందని ఆడిట్ నివేదిక తప్పుబట్టింది .

**అనర్హులకు లక్షల్లో పెన్షన్... ప్రభుత్వ ఖజానాకు గండి**

గత ఏడాది ఆడిట్ (2023–24)లో అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపులు కొనసాగుతూనే ఉన్నాయి . దివంగత సూపర్ వైజర్ జి. సత్యనారాయణ భార్య శ్రీమతి జి. అరుణకు నిబంధనలకు విరుద్ధంగా పెంచిన ఫ్యామిలీ పెన్షన్ ఇస్తున్నారు . దీని వల్ల ఏఎంసీకి ఏకంగా రూ. 21,49,979లి మేర నష్టం వాటిల్లింది . ఈ మొత్తాన్ని వెంటనే ఆమె నుంచి రికవరీ చేయాలని ఆడిట్ ఆదేశించింది .అలాగే, మార్కెట్ కమిటీకి అద్దెకు తీసుకున్న వాహనాలకు సంబంధించిన చెల్లింపుల్లో రూ. 20,673లి మేర ఆదాయపు పన్ను మినహాయించకుండా, ఆ మొత్తాన్ని ఆదాయపు పన్ను శాఖకు జమ చేయకుండా నిర్లక్ష్యం వహించారు.

**నిధుల చెల్లింపుల్లో తీవ్ర నిర్లక్ష్యం (రూ. 3 కోట్లకు పైగా బకాయిలు)**

ఏఎంసీకి వచ్చిన ఆదాయం నుంచి ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు చెల్లించాల్సిన చట్టబద్ధమైన ఫండ్స్‌ను జమ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. 10శాతం సెంట్రల్ మార్కెట్ ఫండ్ కింద ప్రభుత్వానికి చేరాల్సిన రూ. 1,12,67,553లి నిధులను తక్కువగా జమ చేశారు . 20శాతం పెన్షన్ కంట్రిబ్యూషన్ ఫండ్ కింద జమ చేయాల్సిన దాంట్లో రూ. 1,94,06,739లి నిధులను బకాయి పెట్టారు . చివరకు స్టేట్ ఫండ్స్‌కు చెల్లించాల్సిన రూ. 1,63,349లి ఆడిట్ ఫీజును సైతం చెల్లించలేదు.

**నిరుపయోగంగా రూ. 12 కోట్లు... గాలికి రికార్డుల నిర్వహణ**

జనగామ ఏఎంసీ వద్ద ఏకంగా రూ. 12,53,83,965లి భారీ ముగింపు బ్యాలెన్స్ ట్రెజరీ ఖాతాలో మిగిలిపోయింది . తెలంగాణ మార్కెట్ చట్టం ప్రకారం ఈ అదనపు నిధులను బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి ఉంటే మార్కెట్ కమిటీకి భారీగా వడ్డీ ఆదాయం సమకూరేది . కానీ అధికారుల ఉదాసీనత వల్ల ఆ నిధులు ఎలాంటి ఆదాయం లేకుండా మూలపడ్డాయి .మరోవైపు మార్కెట్ కమిటీలో పారదర్శకత మచ్చుకైనా లేదు. ఆస్తుల రిజిస్టర్, స్థిరాస్తుల రిజిస్టర్, ఇన్వెస్ట్‌మెంట్ రిజిస్టర్, చెక్ పోస్ట్ వాచ్ రిజిస్టర్ వంటి సుమారు లి14 అత్యంత కీలకమైన రికార్డులనులి అసలు నిర్వహించడమే మానేశారు . చెక్ పోస్ట్ వాచ్ రిజిస్టర్ లేకపోవడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే వ్యవస్థే లేకుండా పోయింది .

రైతుల డిమాండ్‌అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన, రికార్డుల గల్లంతు, కోట్ల రూపాయల నిధుల దారిమళ్లింపుతో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కునారిల్లుతోంది. రైతుల కష్టార్జితంపై ఆధారపడిన ఈ సంస్థను కొల్లగొడుతున్న బాధ్యులపై ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వం ఏ విధమైన కఠిన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ఆడిట్ అభ్యంతరాలపై వెంటనే విచారణ జరిపి, దోచుకున్న ప్రతి పైసాను పన్నులతో సహా రికవరీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణలు.

- నకిలీఅనుమతుల గుట్టు విప్పాలా?
- డీడీలు ఒకటి... వసూళ్లు మరోటి?
- గ్రామాల వారీగా నమోదుల ఉధృతిపై అనుమానాలు.

**(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి)**

భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఇటీవలి కాలంలో జరిగిన ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామ పంచాయతీ అనుమతిపత్రాల ప్రామాణికతపై సందేహాలు నెలకొనడం చర్చనీయాంశమైంది

**నకిలీ అనుమతుల గుట్టు?**

ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పంచాయతీ అనుమతిపత్రాలు కొన్ని చోట్ల నకిలీగా రూపొందించబడ్డాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంతకాలు, ముద్రలు దుర్వినియోగం చేసి పత్రాలు తయారు చేశారన్న ప్రచారం సాగుతోంది. పత్రాల ప్రామాణికతను సమగ్రంగా పరిశీలించకుండనే రిజిస్ట్రేషన్లు జరిగాయా? అన్న అంశంపై అధికారిక స్పష్టత అవసరమని స్థానికులు అంటున్నారు.

**డీడీలు ఒకటి... వసూళ్లు మరోటి?**

అధికారికంగా కంప్యూటర్‌లో చూపిన ఫీజుతో పాటు అదనపు మొత్తాలు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. "ఆఫీస్‌లో చెప్పే రుసుము ఒకటి... మధ్యవర్తులు చెప్పే మొత్తం మరోటి" అంటూ కొందరు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అధికారిక రసీదుల్లో కనిపించని చెల్లింపులు ఎవరికి చేరుతున్నాయన్నదానిపై విచారణ అవసరమని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**నమోదులపై సమగ్ర పరిశీలన అవసరం**

కొత్తకొండ, కమలాపురం, ధర్మసాగర్, ఉనికిచర్ల తదితర గ్రామాల్లో పెద్ద సంఖ్యలో నమోదులు జరిగాయని సమాచారం. ఒక్కో సర్వే నెంబరులో ఎన్ని ప్లాట్లు రూపొందించబడ్డాయి? లేఅవుట్ అనుమతులు ఉన్నాయా? పంచాయతీ తీర్మానాలు నిజమైనవేనా? అన్న అంశాలపై ప్రత్యేక ఆడిట్ చేయాలని డిమాండ్ వినిపిస్తోంది.అదేవిధంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల లావాదేవీలు, అలాగే డాక్యుమెంట్లు తయారు చేసే డాక్యుమెంటర్ల ఖాతాలపై కూడా పునఃపరిశీలన చేయాలని ప్రజలు కోరుతున్నారు. అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా? అనే దానిపై సమగ్ర తనిఖీలు చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్లు**

సర్వే నెంబర్ల వారీగా ప్రత్యేక ఆడిట్
అనుమానాస్పద పత్రాలపై ఫోరెన్సిక్ పరిశీలన
అదనపు వసూళ్లపై కఠిన చర్యలు
లబ్ధిదారులు, డాక్యుమెంటర్ల ఖాతాలపై ఆర్థిక తనిఖీలుభవిష్యత్తులో ఆన్‌లైన్ వెరిఫికేషన్ విధానం కచ్చితంగా అమలు.ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు వెల్లడించాలని భీమదేవరపల్లి మండల ప్రజలు కోరుతున్నారు. సమగ్ర విచారణ ద్వారానే ఆరోపణలపై స్పష్టత రానుం ది. ఈ అంశాన్ని మరింత మార్చండి పెంచండి

## కరీంనగర్ డీఈవో కార్యాలయంలో ఆన్లైన్ పేరిట అడ్డగోలు అవినీతి

- నాలుగేండ్లుగా లక్షల అక్రమాలు

**(కరీంనగర్ జోర్దార్ నిఘా బృందం)**

పదవ తరగతి పరీక్షలు రాగానే డీఈవో కార్యాలయ సిబ్బందికి పండుగలా మారిపోతున్నది. మాజీ. డీఈవో నిజాయితీకి పేరుగా బయట ప్రచారంలో ఉన్నా, అవినీతి ఎలా జరిగిందో అర్థం కావడం లేదం కింది స్థాయి కుమ్మక్కై చేశారా! ఎవరి ప్రమేయం ఎంత ? అనేది లెక్క చిక్కడం లేదు.ఆన్లైన్ లో పదవ తరగతి పరీక్షలు ఇన్విజిలేషన్, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారి మరియు వెహికిల్ ఇంచార్జీ లేదా కస్టడియన్ పేరిట ఇవ్వాల్సిన డబ్బులు సరిగ్గా ఇవ్వకుండా నొక్కేస్తూ పక్కదారి పట్టించడం కరీంనగర్ జిల్లా డీఈవో కార్యాలయంలో అనవాయితీగా మారింది. అధిక డబ్బులు వచ్చే కస్టడియన్ ఎప్పుడూ వారికే ఇవ్వడం వెనక కూడా మతలబు ఉన్నట్టు వార్తలు ఉన్నాయి.ఇక స్పాట్ విషయానికి వస్తె, అడ్డగోలుగా పరిమితికి మించిన సిబ్బందిని కేటాయించడం, అసిస్టెంట్ క్యాంప్ అధికారులుగా వారికే ఇవ్వడం వెనక పంపకాల కథ ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వృత్తి విద్యా కోర్సులు అయిన మైనర్, రెగ్యులర్ పరీక్షలు అయిన మేజర్ తో పాటు టెట్, డిపార్ట్మెంట్ పరీక్షలు, ఎనిమిదవ తరగతి సంబంధించిన స్కాలర్షిప్ పరీక్షలు వగైరాలు జరుగుతున్న క్రమంలో కూడా ఇదే తంతు జరుగుతుంది. ఇవ్వవలసిన దాని కంటే తక్కువ డబ్బులు సంవత్సరాల పాటు జాప్యం చేసి ఎంత ఇస్తున్నారో అందరూ మరచిపోయేలా చేస్తున్నారు. వీటికి ఆక్విటన్స్ ఉండదు కనుక ఆడిందల్లా ఆటగా సాగుతున్నది. ఇక స్పాట్ లో చల్లని మంచినీరు, 3000 మందికి టీ వంటివాటిలో ఎంత అవినీతి జరుగుతున్నదో చూడాలి. అసలు విషయం ఏమిటంటే, ఆనాటి జిల్లా విద్యాధికారి డబ్బుల అవినీతి విషయంలో మిస్టర్ పర్ఫెక్ట్ అని అందరూ అనుకుంటుండగా, అసలు డబ్బుల అవినీతి విషయంలో చక్రం తిప్పుతున్నది ఎవరో, వారితో ఎందరు కుమ్మక్కై ఈ నాటకం ఆడుతున్నారు అనేది తెలియాల్సి ఉంది.ఇక గత వేసవిలో జరిగిన కెపాసిటీ బిల్డింగ్ శిక్షణలో కూడా అనేక లక్షల రూపాయలు పక్కదారి పట్టినట్లు బహిరంగంగా బట్టబయలు అయింది. ఇక ఇప్పుడు జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణలో కూడా ఇలాగే జరుగుతుంది అని అందరూ ముచ్చటించుకున్నారు. అయితే పై అధికారులు కలెక్టర్ మొదలు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారుల వరకు ఎవరు ఈ జిల్లా కమామిషు పట్టించుకోవడం లేదు. దాంతో ఈ వాటాలు ఎక్కడి వరకు విస్తరించి ఉంటాయనేది పలు అనుమానాలకు తావు ఇస్తున్న అంశం.

## పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# దళారుల దందా..

- ఏసీబీ దాడులు జరిగినా అధికారులు మారరా..??
- అధికారుల పేరిట భారీ వసూళ్లు..

**(పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది. సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు, కొందరు ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. అధికారుల పేరిట ప్రతి చిన్న పనికీ వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సంచలన ఆరోపణలు వస్తున్నాయి.

**కమిషన్ల కోసమే కొర్రీలు!**

కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలను టార్గెట్ చేస్తూ దళారులు ఇక్కడ చక్రం తిప్పుతున్నారు. భూముల రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువల సవరణ, సాధారణ అధికార పత్రం లేదా నిషేధిత భూముల సాకులను చూపిస్తూ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అధికారులు నేరుగా లంచాలు తీసుకోకుండా, తమకు నమ్మకమైన ప్రైవేట్ వ్యక్తులను మధ్యవర్తులుగా పెట్టుకుని రహస్య సంకేతాల రూపంలో రేట్లు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇస్తే నిమిషాల్లో పూర్తయ్యే పని, ఇవ్వకపోతే రోజులు గడిచినా




కావడం లేదని బాధితులు వాపోతున్నారు.

**అవినీతి నిరోధక శాఖ నిఘా.. వరుస అరెస్టులు**

పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో అవినీతి ఏ స్థాయిలో ఉందో ఇటీవల జరిగిన అవినీతి నిరోధక శాఖ దాడులే నిదర్శనం.

**ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా లంచాలు:**

పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ మాజీ ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ మంద కిరణ్ కుమార్ డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఏకంగా రూ. 1.06 లక్షల లంచాన్ని ఆన్‌లైన్ చెల్లింపుల రూపంలో వసూలు చేస్తూ అవినీతి నిరోధక శాఖకు చిక్కడం అప్పట్లో సంచలనం సృష్టించింది.

**మంథనిలో వల:**

జిల్లాలోని మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూమి రిజిస్ట్రేషన్ కోసం ప్రైవేట్ వ్యక్తి రషీద్ ద్వారా రూ. 16,500 లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ కాసర్ల రాజేందర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ వరుస ఘటనలతో అవినీతి నిరోధక శాఖ అధికారులు పెద్దపల్లి జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. కార్యాలయాల్లో సీసీ కెమెరాలను ఉద్దేశపూర్వకంగా బంద్ చేయడం, అనధికారిక వ్యక్తులు లోపల కూర్చోవడంపై ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించినప్పటికీ దళారుల తీరు మారడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు.

**హైదరాబాద్, ఆగస్టు 19:**

ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టు లో బుధవారం కీలక చర్చ జరిగిం ది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నిం చింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయ పడింది.భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో రేపు(గురువారం) చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను




మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# జానపద కళాకారుల పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లిస్తాం



● ఆందోళన చెందవద్దు మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:**జానపద కళాకారుల పెండింగ్ బిల్లులను త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. జానపద కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధులు బుధవారం మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు.

2023--2026 మధ్య ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులకు పారితోషికాలు, ప్రయాణ ఖర్చులు తదితరాలకు సంబంధించిన సుమారు రూ.11 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రతినిధులు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి, బిల్లుల చెల్లింపుల కోసం ఆర్థిక శాఖతో మాట్లాడతానని, కళాకారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. భాషా--సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డితో మాట్లాడిన మంత్రి, పెండింగ్ బిల్లుల వివరాలను పరిశీలించి చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జానపద కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్ కుమార్, ఒగ్గు రవి, సోమరాజు శ్రీనివాస్, హిమగిరి, కృపాదానం తదితరులు పాల్గొన్నారు.

# ఓబీ మట్టి రవాణాపై ఆరోపణలు సింగరేణి రోడ్డు మరమ్మతులపై ప్రశ్నలు

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:** సింగరేణి ఆర్‌జీ-3 పరిధి నుంచి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం ఓబీ మట్టి తరలింపులో భారీ వాహనాలను వినియోగించడం వల్ల పన్నూరు సెంటర్ నుంచి ఏఎల్‌పీ మైన్, జీఎం కార్యాలయం, జేఎన్‌టీయూ యూనివర్సిటీ, వి.టి.సి. ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి ధ్వంసమైందని బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు.

ఓవర్‌లోడ్ లారీలతో రోడ్డు ధ్వంసం

ఓవర్‌లోడ్ వోల్వో లారీల రాకపోకల కారణంగానే సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన రహదారి కొద్దికాలానికే గుంతలమయంగా మారిందని తెలిపారు. ఓబీ మట్టి తరలింపునకు అనుమతులు ఎవరు ఇచ్చారు? ఎన్ని వాహనాలు, ఎన్ని ట్రిప్పులు తిరిగాయి? ఓవర్‌లోడ్‌పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**మరమ్మతుల ఖర్చు ఎవరిది?**



రహదారి దెబ్బతిన్న తర్వాత గ్రీన్‌ఫీల్డ్ హైవే సంస్థలే తమ ఖర్చుతో పునర్నిర్మిస్తాయని గతంలో అధికారులు చెప్పారని శ్రీనివాస్ తెలిపారు.

అయితే ప్రస్తుతం సింగరేణి నిధులతో మరమ్మతులు చేపడితే దానికి కారణమేంటని ప్రశ్నించారు. సంబంధిత ఒప్పందాలు, బిల్లులు, చెల్లింపుల వివరాలను బయటపెట్టాలని కోరారు.

**ప్రమాదాలపై విచారణ చేయాలి**

భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాల ముప్పు పెరిగిందని, గతంలో ఓ సింగరేణి కార్మికుడు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఘటనపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం విని యోగించే రహదారిపై భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.

**కేంద్ర విజిలెన్స్‌కు ఫిర్యాదు**

ఓబీ మట్టి రవాణా, రోడ్డు మరమ్మతులు, కాంట్రాక్టు నిబంధనలు, ఓవర్‌లోడ్ వాహనాలపై తీసుకున్న చర్యలపై కేంద్ర విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తామని శ్రీనివాస్ తెలిపారు.

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి కూ డా పూర్తి ఆధారాలతో ఈ అంశాన్ని తీసుకె ళ్తామని చెప్పారు.

సింగరేణి నిధులు దుర్వినియోగం జరిగితే బాధ్యులైన అధికారులు, కాం ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మికుల సంక్షేమం, ప్రజల భద్రత, కంపెనీ నిధుల పరిరక్షణ కోసం అవసరమైతే ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో వైద్య సేవల పరిశీలన



**హసన్‌పర్తి, జోర్దార్ ప్రతినిధి:**హసన్‌పర్తి మండలంలోని జయగిరి, అనంతసాగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను పరిశీలించారు.

అనంతరం నిర్మాణ దశలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనాలను గ్రామస్తులు, టీజీఎంఐడీసీ ఏఈ రత్నాకర్, సర్పంచ్‌లతో కలిసి పరిశీలించారు.

నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి పీహెచ్‌సీ అధికారి డాక్టర్ రాం భార్గవ్, అనంతసాగర్ సర్పంచ్ దయాకర్, వైద్యాధికారులు డాక్టర్ మల్లేశ్, హెల్త్ సూపర్‌వైజర్ లచ్చు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు పుస్తకాల వితరణ

**ముత్తారం జోర్దార్ ప్రతినిధి:** తెలంగాణ మోడల్ స్కూల్ దరియాపూర్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ అర్హత పరీక్షకు అవసరమైన పుస్తకాలను వాసవి ఇంటర్నేషనల్ క్లబ్--మంథని ఆధ్వర్యంలో వితరణ చేశారు.

**విద్యార్థులకు ప్రోత్సాహం**

కార్యక్రమంలో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వోల్లాల వెంకటేశ్వర్లు, గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్, ప్రెసిడెంట్ గంప ఆదిత్య, సెక్రటరీ యేల్లంకి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రస్తుత అవకాశాలను




సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యకు సహకారం విద్యార్థుల చదువుకు అవసరమైన పుస్తకాలు, ఇతర అత్యవసర విద్యా అవసరాలకు భవిష్యత్తులోనూ తమ సహాయ సహకారాలు కొనసాగిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. పాఠశాల తరఫున కృతజ్ఞతలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కేసరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.

పుస్తకాల వితరణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



**కమలాపూర్,జోర్దార్ ప్రతినిది:**కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం బుధవారము హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆమె త్యాగాలు, ధైర్యసాహసాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు సహకరించిన గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలి క్వాలిటీ జి.ఎం



**సింగరేణి జోర్దార్ ప్రతినిధి:**వినియోగదారునికి నాణ్యమైన బొగ్గును అందించాలని రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ జె.వెంకటరమణ అన్నారు.

ఆయన బుధవారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు. నూతనంగా రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నాణ్యత విభాగం జి.ఎం మాట్లాడుతూ బొగ్గు నాణ్యతలో ఆర్జీ్త్రీ ఏరియా ముందంజలో ఉందని, ముమ్ముందు ఇలాగే కొనసాగిస్తూ, వినియోగదారునికి నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

అనంతరం వారు ఏరియా లోని ఓ.సి.పి-1 ఉపరితల గనిని సందర్శించారు.

కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగధిపతులు బి.టి.మురళీకృష్ణ, సి.జె.సురేఖ, బి.సు దర్శనం, ఆసిఫ్ యాసిన్, అప్సర్ పాషా, ఆర్. రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, రవిచరణ్, మనోజ్ ఇతర అధికారులు ఉన్నారు.

# కరీంనగర్ అభివృద్ధికి రూ.840 కోట్లు



**కరీంనగర్, ఆగస్టు 20, జోర్దార్ ప్రతినిధి:**కరీంనగర్ నగర అభివృద్ధికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) కింద రూ.840 కోట్ల నిధులు మంజూరైనట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. నగర అభివృద్ధి పనులపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో ప్రాజెక్టులపై చర్చించారు. రూ.630 కోట్లతో 50 కిలోమీటర్లకు పైగా మోడల్ రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. డ్రైనేజీ, పాదచారుల సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, ఇందిరాచౌక్ వద్ద మూడు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలతో పాటు బస్‌స్టేషన్ వద్ద స్కైవాక్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అదనంగా రూ.130 కోట్లతో వివిధ మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ.80 కోట్ల ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టును ప్రతిపాదించారు. చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ కోసం 130 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. కేంద్ర నిధులను ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో కలెక్టర్‌కు శుభాకాంక్షలు

**ములుగు జోర్దార్ ప్రతినిధి:**ములుగు జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐఏఎస్‌ను టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు పోలురాజు, కార్యదర్శి మేడి చైతన్యతో పాటు కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు భూక్యా లాల్, ఉదయ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ప్రదీప్, ఉపాధ్యక్షులు శ్రీవాణి, పిట్టల రవి, జి. రమాదేవి, రామ్‌గోపాల్, నరసయ్య, రమేష్ తదితరులు కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలియజేశారు. నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం కావడం ములుగు జిల్లా పరిపాలనా వ్యవస్థలో ఒక ముఖ్యమైన ముందడుగు అని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడంలో నూతన కలెక్టరేట్ కీలకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎన్జీవోస్ యూనియన్ సభ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ బ్యాంక్ ఎదుట ఆటోలో 2 లక్షల చోరీ

**హుజురాబాద్, జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్--వరంగల్ ప్రధాన రహదారిపై ఇండియన్ బ్యాంక్ ఎదురుగా నిలిపి ఉన్న టాటా ఏసీ ఆటోలోంచి గురు తెలియని దుండగులు రూ.2 లక్షల నగదును చోరీ చేశారు. రాయికల్‌కు చెందిన గుంపుల సంతోష్ యాదవ్ బ్యాంక్ నుంచి రూ.2 లక్షలు డ్రా చేసి ఆటోలో పెట్టి టీ తాగేందుకు వెళ్లాడు. ఈ సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆటో గ్లాస్ పగులగొట్టి నగదును అపహరించి పరారయ్యారు. విషయం గుర్తించిన బాధితుడు పోలీసులకు సమాచారం అందించగా, బ్లూకోట్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సీసీ ఫుటేజీని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలింపు చేపట్టారు.



## హుజూరాబాద్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




**హుజూరాబాద్, జోర్దార్ ప్రతినిధి :**హుజూరాబాద్ పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ వద్ద స్థానిక ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు తలకొక్కుల ప్రసాద్ జెండా ఆవిష్కరించగా, గౌరవ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌తో కలిసి సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగం అభివృద్ధి చెందుతోందని, స మాజంలోని వాస్తవాలను, చెరిగిపోని జ్ఞాపకా లను ఒకే క్లిక్‌తో భద్రపరిచే శక్తి ఫోటోగ్రఫీకి ఉందన్నారు.

ఫోటోగ్రఫీ రంగంలో సుదీర్ఘ సేవలందించిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఐత రాజేందర్‌తో పాటు అతిథులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరి ంచారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి గౌడ్, ఉపాధ్యక్షుడు యాకు బ్ అలీ, కోశాధికారి మధుకర్, జిల్లా నాయ కులు బింగి మురళి, భాషబోయిన రాజేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు, కామనీ రవీందర్,
ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు

## వివాహ వేడుకల ఫొటోగ్రఫీలో వీరేశంకు బహుమతి






**ఓదెల జోర్దార్ విలేఖరి:**ప్రపంచ ఫోటోగ్రఫీ దినో త్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి ఫోటో కాంపిటీషన్‌ను ఘనంగా నిర్వహించారు.

ఫోటోగ్రఫీ ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలను కల్చర్, వెడ్డింగ్, ప్రి వెడ్డింగ్ అనే మూడు విభాగాలుగా నిర్వహిం చారు. ప్రి వెడ్డింగ్ విభాగంలో ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటో గ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం ద్వితీయ బహుమతి సాధించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా బహుమతితో పాటు రూ.5,000 నగదు పురస్కారాన్ని అందు కున్నారు. ఇరుకుల్ల వీరేశం గతంలో అనేక అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డుల ను కైవసం చేసుకోవడం విశేషం.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫోటో గ్రాఫర్లు పాల్గొన్న ఈ పోటీల్లో వీరేశం తన ప్రతిభతో మరో అవార్డు సాధించడం పట్ల పలు వురు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఇరుకుల్ల వీరేశంను పలువురు ఫోటోగ్రాఫర్లు, స్నేహితులు అభినందించారు. తనకు ప్రోత్సాహం అందించిన ఫోటోగ్రాఫర్లకు, నిర్వాహకులకు వీరేశం కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీప్), మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, స్థానిక ఎస్సై రవి, ఫోటోగ్రఫీ మాస్టర్లు అనిల్ కుమార్, శివకు మార్, పీవీఎస్ నాగరాజు, మండల అధ్యక్షులు ముస్తఫా, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల
## సమస్యను వెంటనే పరిష్కరించాలి



- టీజేఎస్ రాష్ట్ర నేత ముక్కెర రాజు

**హుజూరాబాద్, జోర్దార్ ప్రతినిధి:**ప్రజా సమస్యలపై గళమెత్తే జర్నలిస్టులు తమ న్యాయమైన హక్కుల కోసం నిరసన చేపట్టాల్సి రావడం బాధాకర మని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు, న్యాయవాది ముక్కెర రాజు అన్నారు. జర్నలి స్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

హుజూరాబాద్‌లో జర్నలిస్టుల నివేశన స్థలాలపై కోర్టులో కేసు వేయడాన్ని నిరసిస్తూ ప్రెస్ క్లబ్ ఆ ధ్వర్యంలో చేపట్టిన దీక్షా శిబిరాన్ని సందర్శి ంచిన ముక్కెర రాజు జర్నలిస్టులకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అ ర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే ఇంటి నంబర్లు, విద్యుత్ కనెక్షన్లు పొంది ఇళ్లు నిర్మి ంచుకున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మ ంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్న లిస్టుల సమస్య పరిష్కారమయ్యే వరకు త మ పార్టీ అండగా ఉంటుందని ముక్కెర రాజు తెలి పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్య దర్శి వాసుదేవరెడ్డి, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, చందుపట్ల జనార్దన్, కొలిపాక సమ్మ య్య, ప్రొఫెసర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ పార్టీతోనే బడుగులకు న్యాయం

- బి.సి ల ఐక్యతే సమాజ ప్రగతికి బలమైన పునాది
- 2028 ఎన్నికల్లో అధికారమే ఆధార్ పార్టీ ప్రధాన లక్ష్యం
- ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఈడ శేషగిరిరావు




**(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి):** బహుజనులు రాజకీయ కూలీలు కాదని, ఆధార్ పార్టీతోనే బడుగులకు న్యాయం జరుగుతుందని, బి.సి ల ఐక్యతే సమాజ ప్రగతికి బలమైన పునాదని ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది డా. ఈడ శేషగిరిరావు అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం నేచర్ 369 హోటల్ నందు అలియన్స్ ఆఫ్ డెమో క్రటిక్ రిఫార్మ్స్ (ఆధార్) పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలను అం దలం ఎక్కించాలనే ముఖ్య ఉద్దేశంతో రాజకీయ మనుగడ సాగిస్తున్న ఆధార్ పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. వెనుకబడిన వర్గాలు ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన తో పాటు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. యు వత అన్ని రంగాల్లో రాణించాలని, సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. బీసీ వర్గాలకు వారి జనాభా నిష్పత్తి కి అనుగుణంగా రాజ కీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమా ండ్ చేశారు.

2028లో అధికారమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఆసక్తి కలిగిన యువతకు ఆధా ర్ పార్టీలో అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజ కవర్గాల్లో ఆధార్ పార్టీ పోటీ చేసే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు.

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి న ఆధార్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గట్ల యుగేందర్ గౌడ్, ఆదార్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్ చైర్మన్ ఆంబోజు బుడ్డయ్య, ఆది లాబాద్ జిల్లా అధ్యక్షులు బండా రాజారాం, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మధు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నీరటి సత్యం, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు జెట్టి శ్రీనివాస్, పరకాల అసెంబ్లీ మల్లేష్, కొత్తగూడెం ఇంచార్జి ప్రేమ్ దయిల్, ఖమ్మం ఇంచార్జ్ బూర సైద రావు, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నక్క అజయ్ పద్మశాలి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గంగుల రాజేందర్ ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా అధ్య క్షులు మధు వర్మ నాయక్, రాష్ట్ర నాయకులు తల్లాడ వెంకన్న, మంద హరినాథ్ బాబు, ఖమ్మ ం జిల్లా నాయకులు సునీల్, నాగరాజు, మొగి లయ్య, రవీంద్ర, శ్రీకాంత్, వరంగల్ జిల్లా నాయకులు అఖిల్, శ్రవణ్, సాగర్, రంజిత్, రాకేష్, శ్యామ్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మ న్ సాయిని నరేందర్, బి.సి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, మొగిలయ్య ఫౌండేషన్ కార్యదర్శి కూనూరు రంజిత్ గౌడ్, బి.సి సంఘాల నాయ కులు మార్క రవి గౌడ్, కంకేటి సాగర్, కూనూ రు రాకేశ్, కామగోని శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ అమలుపై
## ఉపాధ్యాయులకు అవగాహన



**హుజూరాబాద్, జోర్దార్ ప్రతినిది:**హుజూరాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహిం చారు. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భవాని సమా వేశానికి ముఖ్య అతిథులుగా హాజరై అధ్యక్షత వహించారు.

సమావేశంలో 1 నుంచి 3వ తరగతి విద్యార్థుల అభ్యసన ఫలితాల సాధనకు ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ రివ్యూ, ఎల్ఐపీ అమలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు, స్కాలర్‌షిప్‌లు, రూ.3 వేల గ్రాంట్ వినియోగం, స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

రిసోర్స్ పర్సన్స్ అల్లి శ్రీనివాస్, తక్కలపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచనలు, సల హాలు అందించారు.

విద్యాశాఖ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ సెల్ఫీ పాయింట్ వద్ద ఉపాధ్యా యులు సెల్ఫీలు దిగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న
## మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట జోర్దార్ ప్రతినిది:**ఇంటి సౌకర్యం కూడా లేని నిరుపేద సంద లింగయ్య అకాల మరణం చెందగా, ఆయన అంత్యక్రియలను మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ స్వయంగా నిర్వహించి మానవత్వాన్ని చాటుకు న్నారు. దహన సంస్కారాలకు సంబంధించిన ఖర్చులను భరించడంతో పాటు, లింగయ్య కుటుంబానికి రూమ్ సౌకర్యం కూడా కల్పిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణ పరిధిలో అద్దె ఇళ్లలో నివసించే కుటుంబాల్లో ఎవరైనా మరణించినప్పుడు, వారి కుటుంబ సభ్యులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. కష్టకాలంలో ఉన్న వారిని చిన్నచూపు చూడ కుండా, ఇంటి నుంచి బయటకు పంపకుండా అండగా నిలవాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేక మంది జీవనోపాధి కోస ం జమ్మికుంట పట్టణానికి వచ్చి అద్దె ఇళ్లలో నివసిస్తున్నారని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచించి, అద్దెకు ఉంటున్న వారిని కూడా మనలో ఒకరిగా భావించి వారి కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరూ ఒకరోజు మరణించాల్సిందే. కా బట్టి కష్టాల్లో ఉన్నవారిని చిన్నచూపు చూడ కుండా, వారికి మనవంతు సహాయం అందిం చడం మన బాధ్యత" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కందాల తిరుపతి, కామిశెట్టి జయేందర్, మర్రి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాంకేతిక విద్య
## ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలి




- పీడీఎస్‌యూ

**కరీంనగర్, ఆగస్టు 19, జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ ప్రభుత్వం పాలిటెక్నిక్ డిప్లొమా కళాశాలలు, ఐటీఐ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ లేదా శక్తి ఫ్రేమ్‌వర్క్ పరిధిలో విలీనం చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసం హరించుకోవాలని పీడీఎస్‌యూ ఉమ్మడి కరీ ంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు పీడీఎస్‌యూ కరీంనగర్ నగర కమి టీ ఆధ్వర్యంలో ఎల్ఎండీ డ్యామ్ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వ హించారు.

ఈ సందర్భంగా రాణా ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం జీఓ నంబర్ 97 ద్వారా సాంకేతిక విద్యను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ప్రభుత్వ సాంకే తిక విద్యా సంస్థల విలీనం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జీఓ నంబర్ 97ను ఉపస ంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్య క్షుడు లోకిని రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అంగ డి దేవేందర్, జిల్లా నాయకులు పోడిశెట్టి అశో క్, కలవల వెంకటేష్, బొంకరి వంశీ తది తరులు పాల్గొన్నారు.

గురువారం,
ఆగస్టు 20 2026
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# ప్రజల సంక్షేమం, అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

- మంత్రి సీతక్క



**నిజామాబాద్,జోర్దార్ ప్రతినిధి:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. నిజామాబాద్ దుబ్బలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంతో పాటు యువజన, మహిళా, విద్యార్థి, కార్మిక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విభాగాలను మరింత క్రియాశీలం చేయాలని అన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రతి పోలింగ్ బూత్‌లో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నిజామాబాద్ మేయర్ ఉమారాణి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, యూసుఫ్ అలీ, కాసుల బాలరాజ్, అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు మనాల మోహన్ రెడ్డి, ఇరవత్రి అనిల్, కేశ వేణు, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, కాంగ్రెస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి



- వాసుదేవరెడ్డి

**హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిది:**జర్నలిస్టుల హక్కులను కాలరాసే కుట్రలను సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి హెచ్చరించారు. హుజూరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షా శిబిరాన్ని వాసుదేవరెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిబంధనల ప్రకారం సర్వేలు పూర్తయ్యాకే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరయ్యాయని తెలిపారు.

పట్టాలను నమ్ముకుని అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న జర్నలిస్టులను కోర్టు కేసుల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మంత్రులు స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు, న్యాయవాది ముక్కెర రాజు, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, కొలిపాక సమ్మయ్య, సీపీఎం నాయకులు, ప్రజా సంఘాల

# మంథని అభివృద్ధికి భారీ నిధులు
# రూ.164 కోట్ల పనులకు శ్రీకారం

- రూ.800 కోట్లతో సమగ్ర అభివృద్ధి గోదావరి బ్రిడ్జికి నిధుల మంజూరు యువత కోసం న్యాక్ సెంటర్
- మౌలిక వసతులకు పెద్దపీట
- అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన



**మంథని జోర్దార్ ప్రతినిధి:**పెద్దపల్లి జిల్లా, మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మంథని నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మంథని ప్రాంతంలో మొత్తం రూ.164 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు మంత్రులు శ్రీకారం చుట్టారు. మంథని బ్రిడ్జి రోడ్డు నుంచి బస్సు డిపో వరకు రూ.15 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ, డ్రెయినేజీ, సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల కాలంలో మంథని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం దాదాపు రూ.800 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. అందులో భాగంగానే తాజాగా రూ.164 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. గోదావరి నదిపై ప్రతిపాదిత బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులను కూడా ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసిందని మంత్రి వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**మంథని ప్రగతికి రూ.800 కోట్ల కేటాయింపు**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో మంథని ప్రాంతానికి విశేష సేవలందించిన దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, మాజీ స్పీకర్ శ్రీపాదరావుల సేవలను స్మరించుకున్నారు.

మంథని నియోజ కవర్గ అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు కేటాయించడం శుభపరిణామమన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలతో పాటు సాంకేతిక శిక్షణను అందించేందుకు మంథనిలో రూ.20 కోట్ల వ్య యంతో న్యాక్ సెంటర్ మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.

ఈ కేంద్రం ద్వారా స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాల గని బోడకాకర కాయ



మానవుడికి ప్రకృతి ప్రసాదించిన కూరగాయల్లో బోడ కాకరకాయ ఒక్కటి. వీటిని అకాకరకాయ, అడవి కాకరకాయ అని పిలుస్తారు. చూడడానికి మామూలు కాకరకాయల్లాగానే ఉన్నా.. వీటి రుచిలో చాలా వ్యత్యాసం ఉంటుంది. బోడ కాకరకాయ అటవీ ప్రాంతంలో సహజంగా దొరికేవి. బీడు భూముల్లో, పర్వత ప్రాంతాల్లో తొలకరి వర్షాలు కురిసినప్పుడు జూన్ నుంచి జూలై మాసంలో మొలకెత్తి, ఆగస్టు నుంచి అక్టోబరు వరకు మనకు లభిస్తాయి. మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉన్నా.. ఔషధాల గని కావడంతో ప్రజలు కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. వానాకాలంలో విరివిగా దొరికే బోడ కాకర కాయలను తినడం వల్ల భయంకరమైన వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని చెబుతున్నారు.

అన్ని జిల్లాల్లో బోడ కాకరకాయ ధర కొండెక్కింది. చికెన్ ధర కన్నా ఎక్కువే. ప్రస్తుతం కిలో రూ.200 నుంచి రూ.300 వరకు పలుకుతోంది. ఇది అటవీజాతి పంట కావడంతో కూలీలకు, రైతులకు భలే గిరాకీ లభిస్తుంది. ఎంత ధర ఉన్నా ఆరోగ్యానికి, రుచికి ఎక్కువ మేలు చేస్తుందని ప్రజలు కొనుక్కుని పోతున్నారు.

బోడ కాకరకాయలు తినడం వల్ల సీజనల్ వ్యాధులతో పాటు బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 'మటన్, చికెన్ దండగా బోడ కాకరకాయ ఉండగా' అన్న సామెత ఈ ప్రాంతంలో నానుడిలో ఉంది. వీటిలో బీ1, బీ2, బీ3 విటమిన్లు, క్యాల్షియం, పొటాషియం వంటి మూలకాలు ఉంటాయని డాక్టర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మనిషి శరీరంలోని 15 రోగాలను నయం చేసే ఔషధ గుణాలు బోడ కాకరకాయలో ఉన్నాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు.

కామిడి సతీష్ రెడ్డి ,అరుణోదయ కాలనీ
గోపాల్ పూర్ హన్మకొండ 9848445134

# ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**(వీణవంక జోర్దార్ ప్రతినిధి)** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వీణవంక మండల ఫోటో వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి గుర్తుగా ఫోటోగ్రాఫిక్ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు మాట్లాడుతూ.. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన సంఘటనను ఫోటో, వీడియో రూపంలో భద్రపరుస్తూ ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగం మరింత అభివృద్ధి చెందాలని, ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో, వీడియో రంగానికి చెందిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**పాల్గొన్నవారు:** మండల అధ్యక్షులు సంగెం మోహన్, ఏ ఎస్.ఐ వెంక రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఏలే కుమారస్వామి, ఉపాధ్యక్షులు బాలసాని దేవరాజ్, కార్యదర్శి గాజుల ప్రవీణ్, కుటుంబ భరోసా ఇంచార్జి కర్రె నాని యాదవ్, జిల్లా ఫోటోగ్రఫీ కమిటీ ఉపాధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సంగెం సునీల్ తదితరులతో పాటు ఫోటోగ్రాఫర్లు గంజి భాస్కర్, కంకల సంతోష్, శ్యామ్, సందీప్, శ్రీనివాస్, సాయి, షఫీ, సంగెం సుమన్, పవన్, సాయి సాగర్, చందు, అభిలాష్, తాటికంటి రంజిత్, విశ్వనాథ్, శ్రీకాంత్, సంతాజి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకు బోనస్ ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి

- మండల వ్యవసాయ అధికారి ప్రకటన



**నిజామాబాద్, జోర్దార్ ప్రతినిధి:**ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్ల బోనస్ పొందడానికి సన్న రకం విత్తనాలు కొనుగోలు చేసిన రైతులందరూ వెంటనే ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఇందల్వాయి వ్యవసాయ శాఖ అధికారులు ఏవో శ్రీకాంత్ తెలిపారు.

ప్రభుత్వం బోనస్ వర్తింపజేసే 7 రకాల సన్న వడ్ల విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు, విత్తనాలు తీసుకున్న షాప్‌కు వెళ్లి తప్పనిసరిగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు.

**తీసుకెళ్లాల్సిన ధృవీకరణ పత్రాలు**

- ఆధార్ కార్డు,
- పట్టాదార్ పాస్ పుస్తకం
- విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లు చిట్టీ ఆన్‌లైన్

ప్రక్రియ పూర్తయిన వారికి మాత్రమే ప్రభుత్వం నుండి బోనస్ సొమ్ము లభిస్తుందని, కాబట్టి అర్హులైన రైతులందరూ కాలయాపన చేయకుండా విత్తన దుకాణాలకు వెళ్లి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

# జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి



- పీడీఎస్‌యూ

**నిజామాబాద్, జోర్దార్ ప్రతినిధి:**ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యా వ్యవస్థలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. ఈ మేరకు నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, గౌతం కుమార్ మాట్లాడుతూ ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన కోర్సులు, శిక్షణా విధానాలు, నైపుణ్య లక్ష్యాలు ఉన్నాయని తెలిపారు.

రెండు విభిన్న విద్యా వ్యవస్థలను విలీనం చేయడం వల్ల విద్యా ప్రమాణాలు, ప్రయోగాత్మక శిక్షణ, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. ఐటీఐలకు ఆధునిక యంత్రాలు, కొత్త కోర్సులు, నైపుణ్య శిక్షణ కేంద్రాలు, పాలిటెక్నిక్ కళాశాలలకు అధ్యాపకులు, ఆధునిక ల్యాబ్‌లు, పరికరాలు, హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ప్రిన్స్, సృజన, మున్నా, పవన్, అరవింద్, రాజు, అర్జున్, ప్రశాంత్ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**కమలాపూర్ జోర్దార్ ప్రతినిధి:** కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో బుధవారం సాంప్రదాయ వేడుకలు అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామ ప్రజలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

అనంతరం గ్రామంలో బుడగ జంగాల సోదర సోదరీమణులు ఘనంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిఏటా భక్తిశ్రద్ధలతో జరిగే ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయినేని తిరుపతిరావు, మాజీ జెడ్పిటిసి మారపల్లి నవీన్ కుమార్, బుడగ జంగాల కులస్తులతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్పంచ్ రమ నాగరాజు, ఉపసర్పంచ్ మేడిపల్లి సిద్ధార్థ, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు ,బుడగ జంగాల కులస్తులు ,మండల బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# వీడిన ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకేసు మిస్టరీ

**నల్గొండ :** హత్యకు పాల్పడిన ఇద్దరు పదో తరగతి విద్యార్థులు రూపారెడ్డి స్కూల్ విద్యార్థులుగా గుర్తింపు పోలీసుల అదుపులో ఓ విద్యార్థి పరారీలో ఉన్న మరో విద్యార్థి కోసం గాలింపు డబ్బుల కోసమే హత్యకు పాల్పడ్డ విద్యార్థులు హత్యకు కత్తి, బ్లేడ్ ఉపయోగించిన నిందితులు ఈనెల11న నల్గొండజిల్లా మల్లేపల్లిలో రూపారెడ్డి హత్య



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోసే కార్యక్రమం




**నిజామాబాద్, జోర్దార్ ప్రతినిధి:**గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో భాగంగా లబ్ధిదారుల స్థలాల వద్ద శాస్త్రోక్తంగా ముగ్గుపోసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అరటి రఘు, ఉపసర్పంచ్ సంజీవ్ గౌడ్ పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, వార్డు సభ్యులు, కార్యదర్శి జె. అరుణ, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చెస్‌లో రాణిస్తున్న శౌనక్‌కు బండి సంజయ్ అభినందనలు



**కరీంనగర్, ఆగస్టు 20, జోర్దార్ ప్రతినిది:** కరీంనగర్‌కు చెందిన యువ చెస్ క్రీడాకారుడు శౌనక్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. ఇటీవల అంతర్జాతీయ చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన శౌనక్‌ను ఆయన సత్కరించారు.

2304.2 ఫిడే రేటింగ్ సాధించిన శౌనక్, స్పెయిన్‌లో జరిగిన అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో పలువురు అంతర్జాతీయ క్రీడాకారులను ఓడించి సత్తా చాటాడు. కాండిడేట్ మాస్టర్, ఫిడే మాస్టర్ టైటిళ్లు సాధించిన శౌనక్ త్వరలో గ్రాండ్‌మాస్టర్ టైటిల్ సాధించాలని బండి సంజయ్ ఆకాంక్షించారు.

దేశానికి, కరీంనగర్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ఆర్టీఐ దరఖాస్తుల వల్లనే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆగిపోయాయా...?

- బుగ్గారం లబ్ధిదారుల్లో భయాందోళనలు తొలగించాలి
- తక్షణమే అధికారిక ప్రకటన జారీ చేయాలి
- ఎంపిడివో కు సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి




**(జగిత్యాల జోర్దార్ ప్రతినిధి):**జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామంలో ఆర్టీఐ దరఖాస్తుల కారణంగానే 40 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రావాల్సిన బిల్లులు నిలిచిపోయాయని కొన్ని దిన పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతూ సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి బుధవారం బుగ్గారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కోరుతూ ఆ కార్యాలయంలో ఎంపివో బింగి సురేష్ కు వినతి పత్రం అందజేశారు.

ఆర్టీఐ దరఖాస్తుల వల్లే ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఆగిపోయాయనే ప్రచారం వాస్తవమా..., కాదా... అనే విషయంపై అధికారికంగా తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యంగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల్లో నెల కొన్న భయాందోళనలను తొలగించేందుకు బహిరంగ ప్రకటనతో పాటు లిఖితపూర్వకంగా కూడా బుగ్గారం లబ్ధిదారులకు పూర్తి వివరంగా తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒకవేళ ఆర్టీఐ దరఖాస్తుల కారణంగానే బిల్లులు నిలిచిపోయినట్లయితే, అందుకు సంబంధించిన పూర్తి వివరాలను కూడా ప్రజలకు బహిర్గతం చేయాలని చుక్క గంగారెడ్డి కోరారు. అదే సమయంలో ఈ ప్రచారాలు అసత్యమైనవిగా తేలితే..., వాటిని ఎవరు, ఏ ఉద్దేశంతో ప్రచారం చేశారో గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొంతమంది వ్యక్తులు వారి స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం, వారిపై ఉన్న ఆరోపణలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలను కప్పిపుచ్చుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఉపయోగించుకుంటున్నారనే సమాచారం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆర్టీఐ కార్యకర్తల వల్లే తమ బిల్లులు రావడం లేదంటూ లబ్ధిదారుల్లో అపోహలు కల్పించి, వారిని ఆర్టీఐ కార్యకర్తలు, ఉద్యోగులు, అధికారులపైకి వెళ్లే విధంగా రెచ్చగొడుతున్నారనే అంశాన్ని కూడా పరిశీలించాలని ఆయన కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని చుక్క గంగారెడ్డి కోరారు. అసత్య ప్రచారాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులను గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఇకపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన బుగ్గారం ఎంపిడివో యం.సుమంత్ ను కోరారు. ఎంపివో బింగి సురేష్ విజ్ఞాపన పత్రాన్ని స్వీకరించారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

**(గోదావరిఖని జోర్దార్ ప్రతినిధి)** బొడ్డు రవీందర్ మైనారిటీ కాలేజీల్లో లెక్చరర్లు, వార్డెన్లు, ఇతర సిబ్బంది లేకుండా విద్యార్థులకు విద్యను అందించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని నాయకులు బొడ్డు రవీందర్ తీవ్రంగా విమర్శించారు.

లెక్చరర్లు, వార్డెన్లు లేరనే విషయం తెలుసుకున్న బొడ్డు రవీందర్ మైనారిటీ కాలేజీని సందర్శించి కాలేజీ సిబ్బందితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో మాట్లాడి కాలేజీలో ఉన్న సమస్యలు, సిబ్బంది కొరతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



**ఈ సందర్భంగా మీడియా, పాత్రికేయులతో బొడ్డు రవీందర్ మాట్లాడుతూ** "కేసీఆర్ గారి పాలనలో తెలంగాణలో ఉన్న సుమారు రెండు వందలు మాత్రమే ఉన్న గురుకులాలను వెయ్యి కి పైగా గురుకులాల కు పెంచి, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా గురుకుల వ్యవస్థను బలోపేతం చేశారు.

కానీ నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నప్పటికీ మైనారిటీ కాలేజీల్లో లెక్చరర్లు, వార్డెన్లు, ఇతర సిబ్బంది లేకుండా కాలేజీలు నడపడం సిగ్గుచేటు.

సిబ్బంది లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుంది? వార్డెన్లు లేకుండా విద్యార్థుల భద్రత, వసతి పరిస్థితులను ఎలా పర్యవేక్షిస్తారు? ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తుపై కనీస బాధ్యత లేదా?

వెంటనే మైనారిటీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్, వార్డెన్, ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు పూర్తిస్థాయి విద్యా సౌకర్యాలు కల్పించాలి.

కేసీఆర్ గారు గురుకులాలను పెంచి విద్యార్థులకు భవిష్యత్తు చూపిస్తే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస సిబ్బందిని కూడా ఏర్పాటు చేయకుండా వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం దుర్మార్గం.

విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే దీ=ూ పార్టీ చూస్తూ ఊరుకోదు. సమస్య పరిష్కారం అయ్యే వరకు విద్యార్థుల తరఫున ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తాం." అని బొడ్డు రవీందర్ హెచ్చరించారు.

**బొడ్డు రవీందర్**
**నాయకులు । రామగుండం నియోజకవర్గం**

# పాఠశాల ఆరోగ్యం-వెల్నెస్ కార్యక్రమంతో విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రోత్సాహం

- యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్కోప్ సంస్థ--మహిత సంస్థ, యూని సెఫ్ సహకారంతో కార్యక్రమాలు

**యాదాద్రి భువనగిరి:** కౌమారదశ విద్యార్థుల్లో శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల ఆరోగ్యం--వెల్నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెస్సివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ప్రతినిధులు వి.సోమ నర్సయ్య, అశ్విని, యాదగిరి, నరసింహ రాజు, వెంకటేష్ తెలిపారు. మహిత, యూనిసెఫ్ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

కౌమారదశలో విద్యార్థుల్లో చోటుచేసుకునే శారీరక, మానసిక, భావోద్వేగ మార్పులపై శాస్త్రీయ అవగాహన కల్పించడం, అపోహలు--అనుమానాలను తొలగించడం, సమస్యలను స్వేచ్ఛగా చర్చించుకునే వాతావరణాన్ని కల్పించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ దశను సానుకూలమైన అభివృద్ధి దశగా విద్యార్థులు అర్థం చేసుకునేలా మార్గదర్శనం చేస్తున్నారు.




**ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన**

సమతుల్యమైన పోషకాహారం, క్రమం తప్పని శారీరక వ్యాయామం, తగినంత నిద్ర, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రక్తహీనత నివారణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, స్థానికంగా మరియు సీజన్‌కు అనుగుణంగా లభించే పండ్లు, కూరగాయల ప్రాధాన్యతను వివరిస్తున్నారు. అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

**మానసిక ఆరోగ్యం--సంబంధాలపై దృష్టి**

విద్యార్థుల భావోద్వేగ శ్రేయస్సు, మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని కార్యక్రమంలో తెలియజేస్తున్నారు. భావోద్వేగాలను ఆరోగ్యకరమైన రీతిలో వ్యక్తపరచడం, అవసరమైనప్పుడు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు లేదా నమ్మకమైన పెద్దల సహాయం కోరడం వంటి అంశాలను విద్యార్థులకు వివరిస్తున్నారు.

తోటి విద్యార్థులతో స్నేహపూర్వక సంబంధాలు, పరస్పర గౌరవం, నమ్మకం, సహానుభూతి, బాధ్యతాయుతమైన ప్రవర్తన వంటి విలువలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నారు. తమ అభిప్రాయాలను గౌరవప్రదంగా వ్యక్తపరచడంతో పాటు ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సంబంధాలను నిర్మించుకోవచ్చని చెబుతున్నారు.

**లింగ సమానత్వం--బాధ్యతాయుత పౌరసత్వం**

లింగపరమైన వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం, భద్రత ఉండేలా విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నారు. లింగపరమైన పాత్రలు మార్పులకు లోబడి ఉంటాయని,

కుటుంబం--సమాజంలో బాధ్యతలను సమానంగా పంచుకోవడం వల్ల అందరికీ ప్రయోజనం కలుగుతుందని వివరిస్తున్నారు.

గౌరవం, సహానుభూతి, పర్యావరణ బాధ్యత, రాజ్యాంగ విలువలు, డిజిటల్ పౌరసత్వం వంటి అంశాల ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాయుత పౌరసత్వాన్ని పెంపొందించేందుకు కార్యక్రమం దోహదపడుతోందని నిర్వాహకులు తెలిపారు. వ్యక్తిగత నిర్ణయాలకు సామాజిక ప్రభావం ఉంటుందని అర్థం చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

**మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ**

పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఖైని, బీడీలు, మద్యం తదితర హానికర పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం, అవసరమైనప్పుడు నమ్మకమైన పెద్దలు, కౌన్సిలర్లు మరియు అందుబాటులో ఉన్న సహాయక వ్యవస్థలను సంప్రదించడం వంటి అంశాలపై విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్నారు.

పాఠశాల ఆరోగ్యం--వెల్నెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడంతో పాటు, మానసికంగా దృఢంగా, సామాజికంగా బాధ్యతాయుతంగా ఎదగడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను పొందుతున్నారని స్కోప్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించవచ్చని తెలిపారు.

# ఎం.జె.పి. బాయ్స్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక వైద్య శిబిరం




**కమలాపూర్,జోర్ధార్ ప్రతినిధి:**విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కమలాపూర్‌లోని ఎం.జె.పి. బాయ్స్ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 56 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, శుద్ధమైన నీటిని వినియోగించడం, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు.

వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవిత రెడ్డి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ సుకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ రఘుపతి, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు బాబు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న చిర్ర రాజు గౌడ్



**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి:**హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నూతనంగా ప్రతిష్ఠించిన తొలి తెలుగు బహుజన చక్రవర్తి, భరతమాత ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు.

బుధవారం జరిగిన ఈ విగ్రహావిష్కరణ మహోత్సవానికి కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజుగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

అనంతరం డాక్టర్ చిర్ర రాజుగౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర, బహుజనుల కోసం ఆయన చేసిన పోరాటం, సామాజిక సమానత్వం కోసం అందించిన సేవలకు గుర్తింపుగా ట్యాంక్‌బండ్‌పై విగ్రహాన్ని ప్రతిష్ఠించడం చారిత్రక పరిణామమని పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో సాధ్యం కాని ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టి పూర్తి చేయడం అభినందనీయమన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించి ఆవిష్కరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్‌కు యావత్ బీసీ సమాజం తరఫున డాక్టర్ చిర్ర రాజుగౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# ఆంధ్రప్రదేశ్ SERPకు ప్రతిష్టాత్మకూ MFME అవార్డు

**- ఆహార ప్రాసెసింగ్ రంగంలో స్వయం సహాయక సంఘాల మహిళల ప్రగతికి గుర్తింపు**

**- మంత్రి కొండపల్లి హర్షం**



**అమరావతి, ఆగస్టు 19 :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ()కు ప్రతిష్టాత్మక అవార్డు లభించడం పట్ల రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీలలో న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో నిర్వహించే ుాఃీఖీఖీజు కాన్క్లేవ్‌లో ఈ అవార్డును సెర్ప్ అధికారులకు ప్రధానం చేసేందుకు ఏపీ సెర్ప్ అధికారులను కేంద్ర మంత్రిత్వ శాఖ ఆహ్వానించడం ముదావాహమని మంత్రి కొనియాడారు. పథకం కింద ుావవఃస ఝుజూఝ్ఖుశ్రీ జశీఎజూశీఅవత్‌లో ఆమోదిత పనితీరు ప్రమాణాల ఆధారంగా పనితీరును మూల్యాంకనం చేయగా, ఆంధ్రప్రదేశ్ సెర్ప్ సమగ్ర పనితీరు ఆధారంగా విజేతగా ఎంపికైనట్టు మంత్రి తెలిపారు. ఈ అవార్డు సంస్థకు మాత్రమే దక్కిన గౌరవం కాదని.. రాష్ట్రంలోని వేలాది స్వయం సహాయక సంఘాల మహిళల శ్రమ, పట్టుదల, పారిశ్రామిక స్ఫూర్తికి లభించిన గుర్తింపు అని మంత్రి ప్రశంసించారు.పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, వ్యాపారాభివృద్ధి, ఉపాధి కల్పనకు అవకాశాలు మరింత విస్తృతమవుతాయని మంత్రి తెలిపారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి మహిళా విజయవంతమైన పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి లక్ష్యానికి అనుగుణంగా సెర్ప్ పని చేస్తుందన్నారు. కేంద్ర అవార్డుకు ఎంపిక కావడం పట్ల ుాజుౖా అధికారులు, సిబ్బంది, జిల్లా సమాఖ్యలు, మండల సమాఖ్యలు, గ్రామ సంస్థలు, స్వయం సహాయక సంఘాల మహిళలను మంత్రి ప్రత్యేకంగా కొనియాడారు. ఈ అవార్డు మా సెర్ప్ శాఖపై మరింత బాధ్యత పెంచిందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను మహిళా ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కొండపల్లి తెలిపారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**నర్వ ఆగస్టు 19**
మండల కేంద్రంలో చాయాచిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కెమెరా సృష్టికర్త లూయిస్ జాకస్ మాండ్యే దగ్యూరే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో ఛాయాచిత్ర అసోసియేషన్ అధ్యక్షుడు గోకుల్ సింగ్, ఉపాధ్యక్షుడు ఆనందు భాస్కర్ రెడ్డి,రవీందర్ సింగ్ వీరేష్. అశోక్ యాదవ్. అంజి. నరసింహ. తదితరులు పాల్గొన్నారు

# భీమదేవరపల్లిలో రిజిస్ట్రేషన్‌ల మాయాజాలం?

**భీమదేవరపల్లి జోర్దార్ ప్రతినిది**
భీమదేవరపల్లి మండలంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఇటీవలి కాలంలో జరిగిన ఇళ్ల స్థలాలు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కొన్ని రిజిస్ట్రేషన్లకు సమర్పించిన గ్రామ పంచాయతీ అనుమతిపత్రాలు, తీర్మానాలు, సంతకాలు, ముద్రల ప్రామాణికతపై సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలనే డిమాండ్ బలపడుతోంది.రిజిస్ట్రేషన్‌కు సమర్పించిన పత్రాలు నిజమైనవేనా? సంబంధిత గ్రామ పంచాయతీల నుంచి అధికారికంగా జారీ అయ్యాయా? ఆయా స్థలాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? లేఅవుట్లకు సంబంధిత శాఖల ఆమోదం ఉందా? అనే అంశాలను ఒక్కొక్కటిగా పరిశీలిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.




**నకిలీ అనుమతుల ఆరోపణలు.. అసలు నిజమేంటి?**
ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పంచాయతీ అనుమతిపత్రాల్లో కొన్ని నకిలీవి ఉండవచ్చున్న ఆరోపణలు స్థానికంగా చర్చకు దారితీశాయి. కొన్నిచోట్ల పంచాయతీ పేరుతో పత్రాలు రూపొందించడం, సంతకాలు, అధికారిక ముద్రలను దుర్వినియోగం చేయడం జరిగిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణల నిజానిజాలు అధికారిక విచారణలోనే తేలాల్సి ఉంది.

ప్రతి అనుమతిపత్రంపై ఉన్న సంతకం ఎవరిది? ఆ తేదీన సంతకం చేసిన అధికారి లేదా ప్రజాప్రతినిధి విధుల్లో ఉన్నారా? పంచాయతీ రికార్డుల్లో అదే అనుమతికి సంబంధించిన నమోదు ఉందా? తీర్మాన పుస్తకంలో వివరాలు ఉన్నాయా? అనే అంశాలను సరిపోల్చాలని ప్రజలు కోరుతున్నారు. అనుమానాస్పద పత్రాలు ఉంటే వాటిని నిపుణులతో పరిశీలించి సంతకాలు, ముద్రల ప్రామాణికత నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీ రికార్డు ఒకటి.. రిజిస్ట్రేషన్ పత్రం మరొకటా?**
రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన పంచాయతీ అనుమతులను ఆయా గ్రామ పంచాయతీల అసలు రికార్డులతో సరిపోల్చితే కీలక విషయాలు బయటపడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అనుమతి సంఖ్య, జారీ తేదీ, స్థలం విస్తీర్ణం, సర్వే నెంబరు, యజమాని పేరు తదితర వివరాలను పంచాయతీ రికార్డులతో క్రాస్ వెరిఫికేషన్ చేయాలని కోరుతున్నారు.ఒకవేళ పంచాయతీ రికార్డుల్లో లేని అనుమతులతో రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తేలితే ఆ పత్రాలు ఎక్కడ తయారయ్యాయి? వాటిని ఎవరు సమకూర్చారు? రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవి ఎలా ఆమోదం పొందాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు కనుగొనాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

**డీడీలు ఒకటి.. వసూళ్లు మరోటి?**
రిజిస్ట్రేషన్ వ్యవహారంలో అధికారికంగా చెల్లించాల్సిన రుసుములకు మించి అదనపు మొత్తాలు వసూలు చేశారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కంప్యూటర్‌లో చూపించే ప్రభుత్వ రుసుము, అధికారిక రసీదుల్లో నమోదయ్యే మొత్తం ఒకలా ఉండగా, కార్యాలయ ప్రక్రియ పూర్తి చేసేందుకు మధ్యవర్తుల ద్వారా మరింత మొత్తం అడిగారన్న ఆరోపణలపై విచారణ జరపాలని బాధితులు కోరుతున్నట్లు సమాచారం.
ప్రభుత్వ ఖజానాకు చెల్లించిన మొత్తం ఎంత? లబ్ధిదారుడు వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తం ఎంత? ఈ రెండింటి మధ్య వ్యత్యాసం ఉంటే ఆ అదనపు సొమ్ము ఎవరికి చేరింది? ఎవరి సూచనలతో వసూలైంది? అనే కోణంలో విచారణ జరిపితే వాస్తవ పరిస్థితి బయటపడుతుందని స్థానికులు అంటున్నారు.

**గ్రామాల వారీగా నమోదుల లెక్క తీయాలి**
కొత్తకొండ, కమలాపురం, ధర్మసాగర్, ఉనికిచర్లతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని ఇతర గ్రామాల్లో జరిగిన ప్లాట్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లను గ్రామాల వారీగా పరిశీలించాలని డిమాండ్ వినిపిస్తోంది.ప్రత్యేకంగా ఒక్కో సర్వే నెంబరులో అసలు భూమి విస్తీర్ణం ఎంత? అందులో ఎన్ని ప్లాట్లు రూపొందించారు? ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి? భూమి స్వభావం ఏమిటి? అవసరమైన లేఅవుట్ అనుమతులు ఉన్నాయా? రహదారులు, ఇతర అవసరాలకు స్థలం కేటాయించారా? పంచాయతీ అనుమతులు వాస్తవమైనవేనా? వంటి అంశాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతున్నారు.

**ఒకే సర్వే నెంబరులో భారీగా రిజిస్ట్రేషన్లు జరిగాయా?**
ఒకే సర్వే నెంబరులో తక్కువ వ్యవధిలో పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగి ఉంటే వాటిని ప్రత్యేకంగా గుర్తించి పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్ల తేదీలు, డాక్యుమెంట్ నెంబర్లు, విక్రేతలు, కొనుగోలుదారులు, విస్తీర్ణం, సమర్పించిన అనుమతిపత్రాలను ఒకే చోటకు తీసుకొచ్చి పరిశీలిస్తే ఏవైనా అసాధారణ ధోరణులు ఉన్నాయా అనేది తేలే అవకాశం ఉందని చెబుతున్నారు.

**డాక్యుమెంటర్ల పాత్రపైనా దృష్టి పెట్టాలి**
రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాల తయారీలో డాక్యుమెంటర్ల పాత్ర కీలకం. అందువల్ల అనుమానాలు వ్యక్తమవుతున్న రిజిస్ట్రేషన్లకు డాక్యుమెంట్లు ఎవరు తయారు చేశారు? ఒకే డాక్యుమెంటర్ ద్వారా అసాధారణ సంఖ్యలో లావాదేవీలు జరిగాయా? సమర్పించిన అనుమతిపత్రాలు ఎవరి ద్వారా వచ్చాయి? అనే అంశాలను కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.అదేవిధంగా మధ్యవర్తుల ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు లభిస్తే వారి పాత్రను కూడా పరిశీలించాలని, అధికారిక రుసుములకు మించి నగదు వసూళు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆర్థిక లావాదేవీలపైనా విచారణ జరగాలనే డిమాండ్**
అక్రమ వసూళ్ల ఆరోపణల నేపథ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. విచారణలో ప్రాథమిక ఆధారాలు లభించిన సందర్భాల్లో సంబంధిత వ్యక్తుల లావాదేవీలను అధీకృత సంస్థల ద్వారా పరిశీలిస్తే నగదు ప్రవాహంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.
అయితే వక్తిగత బ్యాంకు ఖాతాల పరిశీలన వంటి చర్యలు సంబంధిత చట్టాలు, అధికారిక అనుమతులకు లోబడి మాత్రమే చేపట్టాల్సి ఉంటుంది. ఆధారాలు లేకుండా వ్యక్తులను వేధించకుండా, నిర్దిష్ట లావాదేవీలు, పత్రాలు, రిజిస్ట్రేషన్ల ఆధారంగానే సాగించాలని కూడా పలువురు సూచిస్తున్నారు.
రిజిస్ట్రేషన్‌కు ముందు పంచాయతీతో నేరుగా నిర్ధారణ ఎందుకు చేయకూడదుభవిష్యత్తులో నకిలీ అనుమతులకు అవకాశం లేకుండా పంచాయతీ అనుమతిపత్రాలకు ప్రత్యేక సంఖ్య లేదా డిజిటల్ ధ్రువీకరణ విధానం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పత్రం సమర్పించిన వెంటనే సంబంధిత పంచాయతీ రికార్డుతో ఆన్‌లైన్‌లో సరిపోల్చే వ్యవస్థ ఉంటే నకిలీ పత్రాలకు అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడుతున్నారు.అనుమతి జారీ చేసిన తేదీ, సర్వే నెంబరు, యజమాని వివరాలు, స్థలం విస్తీర్ణం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో ధ్రువీకరించిన తర్వాతే రిజిస్ట్రేషన్‌కు అనుమతించే విధానం అమలు చేయాలని కోరుతున్నారు.

**గత రిజిస్ట్రేషన్లను కూడా పునఃపరిశీలించాలి**
ప్రస్తుతం ఆరోపణలు వచ్చిన కొన్ని లావాదేవీలకే విచారణ పరిమితం చేయకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో జరిగిన రిజిస్ట్రేషన్లను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ వినిపిస్తోంది. గ్రామం, సర్వే నెంబరు, డాక్యుమెంట్ నెంబరు ఆధారంగా జాబితా రూపొందించి పంచాయతీ అనుమతులు, లేఅవుట్ పత్రాలు, ప్రభుత్వానికి చెల్లించిన రుసుములను సరిపోల్చాలని కోరుతున్నారు.ఈ పరిశీలనలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్లు గుర్తిస్తే వాటికి బాధ్యులెవరో నిర్ధారించి చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో నిబంధనల ప్రకారం జరిగిన రిజిస్ట్రేషన్లపై అనవసర అనుమానాలకు తెరదించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందిస్తారా?**
భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై వినిపిస్తున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా స్థాయి రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలను కేవలం ఆరోపణలుగానే వదిలేయకుండా రికార్డుల ఆధారంగా విచారణ చేపట్టి నిజానిజాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు.
పంచాయతీ అనుమతుల ప్రామాణికత, సర్వే నెంబర్ల వారీగా జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వానికి చెల్లించిన రుసుములు, అదనపు వసూళ్ల ఆరోపణలు, డాక్యుమెంటర్లు లేదా మధ్యవర్తుల ప్రమేయం వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలిస్తేనే ఈ వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.
అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే అధికారికంగా వివరాలు వెల్లడించి అనుమానాలకు తెరదించాలని భీమదేవరపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి:మండల ప్రత్యేక అధికారి లింగస్వామి.

**- ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం.**



**దౌల్తాబాద్ ఆగష్టు 19**
ఎల్‌నినో ప్రభావంతో రానున్న సెప్టెంబర్‌లో వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి టి.లింగస్వామి సూచించారు. బుధవారం దౌల్తాబాద్ రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ పంట వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచాలని సూచించారు. జిల్లాలో ఆయిల్‌పామ్ కర్మాగారం ఏర్పాటు అయినందున రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు వచ్చి మొక్కల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.నీటి సంరక్షణకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని, ఫామ్ పాండ్ల ఏర్పాటుకు వీఎన్‌జీ రాంజీ పథకం కింద 100 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పొలాల్లో ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జలుద్దీన్, ఏవో సాయికిరణ్, సర్పంచులు దుర్గేష్, బండారు , ప్రకాష్, ఏపీవో రాజు, ఏఈవోలు అభిలాష్, నరేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన స్థాయి మెరుగుపడేలా బోధన.

**- సర్వతోముఖాభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యం: ఎంఈఓ గజ్జెల కనకరాజు.**





**దౌల్తాబాద్ ఆగష్టు 19**
మండల పరిధిలోని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు హాజరై మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యమని, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంతో పాటు వారి అభ్యసన స్థాయిని మెరుగుపరచడం ఉపాధ్యాయుల కర్తవ్యమని అన్నారు.కాంప్లెక్స్ సమావేశాల్లో చర్చించిన అంశాలను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారికి అవసరమైన బోధన అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు అప్పగించిన టాస్కులను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా నుంచి ప్రత్యేక బృందాలు పాఠశాలలను సందర్శించనున్నందున పాఠశాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు సర్దార్ హుస్సేన్, త్యాగరాజు, మెహరాజ్‌బేగం, సీఆర్పీలు రాజు, చంద్రమౌళి కుమార్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
గురువారం, ఆగస్టు 20 2026


# ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం.. హార్దిక్ పాండ్యా సహా 8 మందికి గుడ్‌బై..?



2020లో చివరిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ముంబయి ఇండియన్స్ ఆ తర్వాతి ఆరు సీజన్లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, 2026 సీజన్‌లో ముంబై తొమ్మిదో స్థానంలో నిలిచింది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు జట్టును పునర్నిర్మించే ఆలోచనలో ఫ్రాంచైజీ ఉండొచ్చనే అంచనాలు పెరిగాయి. ఐపీఎల్ 2027 రిటెన్షన్ జాబితా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయినా కోర్ ఆటగాళ్లలో కొందరిని కొనసాగించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మతో పాటు రియాన్ రికెల్టన్, విల్ జాక్స్, నామన్ ధీర్, కార్బిన్ బోష్, మిచెల్ సాంట్నర్, అల్లా గజన్‌ఫర్ పేర్లు రిటెన్షన్ రేసులో ఉన్నట్లు సమాచారం.హార్దిక్ పాండ్యా విషయంలో ఏం జరగొచ్చు?హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపైనే ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. 2024 నుంచి ముంబై కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న హార్దిక్ వచ్చే సీజన్‌లో మరో ఫ్రాంచైజీకి వెళ్లే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. ఆయనను ట్రేడ్ చేయడం లేదా నేరుగా విడుదల చేయడం జరిగే ప్రస్తావిస్తున్నారు.ఎక్కువమంది చదివినది: 59 ఫోర్లు, 1 సిక్స్.. ఒకే ఇన్నింగ్స్‌లో 451 పరుగులతో బీభత్సం.. ప్రపంచ రికార్డ్‌నే షేక్ చేసిన దిగ్గజాలు..!ఒకే ఇన్నింగ్స్‌లో 451 పరుగులు.. ప్రపంచ రికార్డ్‌నే షేక్ చేశారుగాహార్దిక్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ముందంజలో ట్రెంట్ బౌల్ట్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, రాబిన్ మింజ్, దానిష్ మాలేవార్ పేర్లు కూడా విడుదలయ్యే ఆటగాళ్ల జాబితాలో వినిపిస్తున్నాయి.ఈ మార్పులతో వేలానికి ముందు ముంబై పర్స్ విలువ పెంచుకోవాలని చూస్తున్నట్లు అంచనా. తద్వారా అవసరమైన స్థానాల్లో కొత్త ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంటుంది.ముంబయి ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ ఇంకా అధికారికంగా రాలేదు. అయినా హార్దిక్ పాండ్యా సహా ఎనిమిది మంది విడుదలయ్యే అవకాశాలపై వస్తున్న గ్స్, లక్నో సూపర్ జెయింట్స్ కూడా ఆసక్తి చూపే జట్లుగా పేర్కొంటున్నారు. అయితే తుది నిర్ణయం ఫ్రాంచైజీల అధికారిక ప్రకటనల తర్వాతే స్పష్టమవుతుంది.మరో ఏడుగురిపైనా వేటు?హార్దిక్‌తో పాటు క్వింటన్ డి కాక్, ట్రెంట్ బౌల్ట్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, రాబిన్ మింజ్, దానిష్ మాలేవార్ పేర్లు కూడా విడుదలయ్యే ఆటగాళ్ల జాబితాలో వినిపిస్తున్నాయి.ఈ మార్పులతో వేలానికి ముందు ముంబై పర్స్ విలువ పెంచుకోవాలని చూస్తున్నట్లు అంచనా. తద్వారా అవసరమైన స్థానాల్లో కొత్త ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంటుంది.ముంబయి ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ ఇంకా అధికారికంగా రాలేదు. అయినా హార్దిక్ పాండ్యా సహా ఎనిమిది మంది విడుదలయ్యే అవకాశాలపై వస్తున్న అంచనాలు నిజమైతే.. ఐపీఎల్ 2027 (ఖ్రా 2027)కి ముందు ముంబై జట్టు రూపమే

# లంక సిరీస్‌తో ఆ ఇద్దరి కెరీర్‌కు ఎండ్ కార్డ్




శ్రీలంకతో జరుగుతున్న టెస్టు సిరీస్ టీమిండియాకు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పరంగా చాలా కీలకం. అదే సమయంలో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లకు ఇది మరో రకమైన పరీక్షగా మారింది. జట్టులో యువ ఆటగాళ్ల నుంచి పోటీ పెరుగుతున్న వేళ.. ఈ సిరీస్‌లో వారి ప్రదర్శనపై ఇప్పుడు చర్చ మొదలైంది.పంత్‌కు పెరుగుతున్న పోటీ.శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో రిషభ్ పంత్ స్థానం మరోసారి చర్చకు వచ్చింది. భారత టెస్టు జట్టులో చాలాకాలంగా కీలక వికెట్‌కీపర్‌గా కొనసాగుతున్న పంత్.. తన దూకుడైన బ్యాటింగ్‌తో ఎన్నో సందర్భాల్లో మ్యాచ్ గమనాన్నే మార్చిన విషయం తెలిసిందే. అయితే గాలే టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో మంచి ఆరంభం లభించినా దానిని భారీ స్కోరుగా మలచలేకపోయారు. 39 పరుగుల వద్ద పంత్ పెవిలియన్‌కు చేరారు. పంత్ ఆడిన షాట్‌పై విమర్శలు కూడా వచ్చాయి.ఒకే ఇన్నింగ్స్‌లో 451 పరుగులు.. ప్రపంచ రికార్డ్‌నే షేక్ చేశారుగాపంత్‌కు ఇప్పుడు ఉన్న అసలు సవాలు ధ్రువ్ జురెల్ రూపంలో కనిపిస్తోంది. పరిమిత అవకాశాల్లోనే జురెల్ తన బ్యాటింగ్ పద్ధతి, సహనం, వికెట్‌కీపింగ్‌తో ఆకట్టుకున్నాడు. గాలే టెస్టులోనూ అతడు 51 పరుగుల విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో జట్టు యాజమాన్యం దృష్టిలో అతని స్థానం మరింత బలపడే అవకాశం కనిపిస్తోంది. పంత్ వరుసగా వచ్చిన అవకాశాలను పెద్ద ఇన్నింగ్స్‌లుగా మార్చలేకపోతే.. జురెల్‌ను క్రమం తప్పకుండా వికెట్‌కీపర్ కం బ్యాటర్‌గా పరీక్షించే పరిస్థితి రావొచ్చు.కుల్దీప్‌కు స్పిన్‌కు కఠిన పరీక్ష..

# ఇజ్జత్ అంతా పాయే.. డెబ్యూ మ్యాచ్‌లోనే చెత్త రికార్డు మూటగట్టుకున్న లంక బౌలర్



శ్రీలంక యువ ఆఫ్ స్పిన్నర్ కేశర నువాంతకు తన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే ఊహించని షాక్ తగిలింది. భారత బ్యాటర్ల వీరబాదుడును తట్టుకోలేక ఈ యంగ్ బౌలర్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 39 ఓవర్లు బౌలింగ్ చేసిన నువాంత ఏకంగా 175 పరుగులు సమర్పించుకున్నాడు. టెస్ట్ డెబ్యూలో శ్రీలంక తరఫున అత్యధిక పరుగులు ఇచ్చిన మూడో బౌలర్‌గా అతడు నిలిచాడు. లంక వైపు నుంచి అరంగేట్రంలోనే అత్యంత భారీగా పరుగులు ఇచ్చిన అవాంఛనీయ రికార్డు సూరజ్ రణదీవ్ పేరిట ఉంది. అతడు 2010లో భారత్‌పైనే 222 రన్స్ ఇచ్చాడు. అయితే నువాంత భారీగా పరుగులు ఇచ్చినా కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజాలాంటి ముగ్గురు దిగ్గజ బ్యాటర్ల వికెట్లు పడగొట్టడం కాస్త ఊరటనిచ్చే అంశం.దేవదత్ పడిక్కల్ వీరవిహారంభారత ఇన్నింగ్స్‌లో యంగ్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అద్భుత సెంచరీతో చెలరేగిపోయాడు. లంక బౌలర్లను నలువైపులా బాదుతూ 230 బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 167 పరుగులు సాధించాడు. వికెట్ కోల్పోయిన ఒత్తిడిని ఏమాత్రం దరిచేరనీయకుండా కేఎల్ రాహుల్‌తో కలిసి రెండో వికెట్‌కు 162 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ తర్వాత రిషబ్ పంత్‌తో కలిసి మరో 71 పరుగులు జోడించి జట్టు భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు. పడిక్కల్ ఆడిన ఈ క్లాసిక్ ఇన్నింగ్స్ జట్టుకు కొండంత బలాన్నిచ్చింది.

హాఫ్ సెంచరీతో రాణించిన రాహుల్, ధ్రువ్ జురెల్సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఎంతో బాధ్యతాయుతంగా ఆడి 175 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 82 పరుగులు చేసాడు. యంగ్ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ తన ఫార్మ్‌ను కొనసాగిస్తూ 68 బంతుల్లోనే 51 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించాడు. అయితే మంచి ఓపెనింగ్స్ లభించినా రిషబ్ పంత్ 39 రన్స్, యశస్వి జైస్వాల్ 32 రన్స్ చేసి భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 16 రన్స్, రవీంద్ర జడేజా 13 రన్స్ మాత్రమే చేశారు.462 పరుగులకు భారత్ ఆలౌట్లోయర్ ఆర్డర్‌లో మానవ్ సుతార్ 24 పరుగులు చేయగా, మహమ్మద్ సిరాజ్ 11 పరుగులు అందించాడు. కుల్దీప్ యాదవ్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు ఆలౌట్ అయింది. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 39 ఓవర్లలో 109 పరుగులు ఇచ్చి 4 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. అసిథ ఫెర్నాండో 63 పరుగులకు 2 వికెట్లు తీశాడు. పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తున్న తరుణంలో లంకను తక్కువ పరుగులకే ఆలౌట్ చేసి ఇన్నింగ్స్ విజయం సాధించాలని భారత్ పట్టుదలగా ఉంది.

# జుడియో బట్టలను అంత తక్కువ ధరలకు ఎలా ఇస్తుందో తెలుసా? బిజినెస్ సీక్రెట్ ఇదే..!




నేటి ఫ్యాషన్ ప్రపంచంలో 'జుడియో' పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. టాటా గ్రూప్‌నకు చెందిన 'ట్రెండ్స్' ప్లాట్‌ఫామ్‌లో భాగమైన జుడియో.. అత్యంత తక్కువ ధరలకే ఫ్యాషనబుల్ బట్టలు, యాక్సెసరీస్, కాస్మెటిక్స్ అందిస్తూ మిడిల్ క్లాస్ కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. సాధారణంగా నాణ్యమైన బట్టల ధరలు ఆకాశాన్నంటే ఈ రోజుల్లో జుడియో అంత తక్కువ ధరలకు దుస్తులను ఎలా అందించగలుగుతోందో తెలిపే ప్రధాన కారణాలు తెలుసుకుందాం.. బల్క్ ప్రొడక్షన్ : జుడియో భారీ ఎత్తున (దీబశ్రీని ఆఖుత్‌ఈం) ఆర్డర్లు ఇచ్చి దుస్తులను తయారీదారుల నుండి కొనుగోలు చేస్తుంది. ఒకేసారి లక్షల సంఖ్యలో ప్రొడక్షన్ జరగడం వల్ల తయారీ వ్యయం గణనీయంగా తగ్గుతుంది. ఈ తగ్గింపు ప్రయోజనాన్ని జుడియో నేరుగా కస్టమర్లకు అందిస్తుంది.జీరో అడ్వర్టైజింగ్: పెద్ద పెద్ద బ్రాండ్లు టీవీలు, హోర్డింగ్‌లు, సెలబ్రిటీలతో చేసే భారీ ప్రకటనల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తాయి. కానీ జుడియో ప్రకటనల కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయదు. కేవలం వర్డ్-ఆఫ్-మౌత్ (ఒకరి నుంచి మరొకరికి ప్రచారం), సోషల్ మీడియా హైప్ ద్వారానే కస్టమర్లను ఆకర్షిస్తుంది. దీనివల్ల ప్రచార ఖర్చులు పూర్తిగా ఆదా అవుతాయి.

రూ.10 వేలతో మొదలుపెట్టి రూ.3 కోట్లు.. దీని సాగుతో రికార్డు..! స్టోర్ డిజైన్, నో-ఫ్రిల్స్ కాన్సెప్ట్: జుడియో షోరూమ్‌లు సింపుల్, ఎఫిషియంట్ డిజైన్‌తో ఉంటాయి. షాపుల్లో అనవసరమైన హంగులు, ఖరీదైన డెకరేటివ్ ఇంటీరియర్లు ఉండవు. తక్కువ మంది సిబ్బందితోనే వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తారు. ఇది నిర్వహణ వ్యయాన్ని భారీగా తగ్గిస్తుంది.స్వదేశీ తయారీ: జుడియో తన ఉత్పత్తులను విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకోకుండా భారత్‌లోనే ఉండే స్థానిక తయారీదారుల నుండి సేకరిస్తుంది. దీనివల్ల దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చులు బాగా తగ్గుతాయి.ఫాస్ట్ ఫ్యాషన్ ఇన్‌వెంటరీ మోడల్: ప్రతి వారం కొత్త కొత్త డిజైన్లను స్టోర్లలోకి తీసుకురావడం జుడియో ప్రత్యేకత. ఒక డిజైన్ లేదా స్టాక్ కొన్ని రోజుల్లోనే అమ్ముడవుతుంది. స్టాక్ నిల్వలు పెండింగ్‌లో పడిపోకపోవడం వల్ల స్టోరేజ్ ఖర్చులు, నష్టాలు ఉండవు.తక్కువ ప్రాఫిట్ మార్జిన్ -- ఎక్కువ అమ్మకాలు: ఒక్కో వస్తువుపై ఎక్కువ లాభం ఆశించకుండా.. తక్కువ లాభంతో ఎక్కువ సంఖ్యలో ప్రొడక్ట్స్ అమ్మడమే జుడియో ప్రధాన బిజినెస్ స్ట్రాటజీ. దీనివల్ల కస్టమర్లకు చవకగా లభిస్తుంది. కంపెనీకి సేల్స్ ద్వారా మంచి లాభాలు వస్తాయి. టాటా బ్రాండ్ ఇచ్చే నాణ్యత నమ్మకం, వేగంగా మారే ట్రెండ్స్, సామాన్యుడి

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్క్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జిరాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

# పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?



ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ౹్రాఫీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్ఆర్ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్ ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ జు (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుందిౣ పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖూ ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందు బాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ు సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.



బిగ్ బాస్ షో ద్వారా చాలా మంది పాపులర్ అయ్యారు. అలాగే కొంతమంది బిగ్ బాస్ గేమ్ షో తర్వాత వరుసగా సినిమాలు, టీవీ షోలు చేస్తున్నారు కొందరు మాత్రం అసలు ఎక్కడ కనిపించడం లేదు. వారిలో ఇనయ సుల్తానా ఒకరు. ఈ బ్యూటీ యాంకర్ గా ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో ఇంటర్వ్యూ ద్వారా ఇనయా పాపులర్ అయ్యింది.

ఆతర్వాత ఆమె పేరు మారుమ్రోగింది. అలాగే ఆయనతో కలిసి ఓ పార్టీలో డాన్స్ చేయడం కూడా అప్పుడు సెన్సేషన్ అయ్యింది. ఇక ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ గేమ్ షోలోకి అడుగుపెట్టింది. బిగ్?బాస్ సీజన్ 6లో కంటెస్టెంట్ గా అడుగుపెట్టి ఈ బ్యూటీ తన ఆట తీరుతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఇక ఈ షో నుంచి బయటకు వచ్చిన తర్వాత నెట్టింట ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది.ఆతర్వాత ఆమె పేరు మారుమ్రోగింది. అలాగే ఆయనతో కలిసి ఓ పార్టీలో డాన్స్ చేయడం కూడా అప్పుడు సెన్సేషన్ అయ్యింది. ఇక ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ గేమ్ షోలోకి అడుగుపెట్టింది. బిగ్?బాస్ సీజన్ 6లో కంటెస్టెంట్ గా అడుగుపెట్టి ఈ బ్యూటీ తన ఆట తీరుతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఇక ఈ షో నుంచి తర్వాత నెలతో బిజీగా గడిపింది. అయితే సోషల్ మీడియా వేదికగానే ఈ అమ్మడు తన బాయ్ ఫ్రెండ్ ను కూడా పరిచయం చేసింది. ఆతర్వాత ఈ ఇద్దరూ విడిపోయారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో తన బ్రేకప్ స్టోరీ చెప్పి ఎమోరీర్, వ్యక్తిగత జీవితం, సోషల్ మీడియాపై తన అభిప్రాయాలను పంచుకుంది బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత వరుసగా టీవీ షోలు, సినిమాలతో బిజీగా గడిపింది. అయితే సోషల్ మీడియా వేదికగానే ఈ అమ్మడు తన బాయ్ ఫ్రెండ్ ను కూడా పరిచయం చేసింది. ఆతర్వాత ఈ ఇద్దరూ విడిపోయారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో తన బ్రేకప్ స్టోరీ చెప్పి ఎమోషనల్ కూడా అయ్యింది ఇనయ సుల్తాన. అలాగే తన కెరీర్, వ్యక్తిగత జీవితం, సోషల్ మీడియాపై తన అభిప్రాయాలను పంచుకుంది ఇనయ సుల్తానా మాట్లాడుతూ.. సాధారణ వ్యక్తులు చేసిన పని లేదా మాట్లాడిన మాట అంతగా వైరల్ అవ్వదు.., కానీ సెలబ్రిటీలు మాట్లాడితే మాత్రం మీడియా దాన్ని పెద్దది చేస్తుందని చెప్పుకొచ్చింది ఇనయ.

## నా జీవితంలో సంతోషాన్నిచ్చే ఒకే ఒక పని అదే.

## ఆ ఒక్క సినిమా నా కెరీర్ మార్చేసింది



అప్పట్లో హీరోయిన్ గా రాణించిన వారిలో ఆమని ఒకరు. అప్పట్లో ఆమనికి మంచి ఫ్యాన్ బేస్ ఉండేది ముఖ్యంగా లేడీస్ లో ఆమెకు ఎక్కువ ఫ్యాన్స్ ఉండే వారు. తన సినిమాలతో ఫ్యామిలీ ఆడియన్స్ ను కట్టిపడేసారు ఆమని. తన సినీ ప్రస్థానంలో శుభలగ్నం , మావిచిగురు చిత్రాలను అత్యంత కీలకమైనవిగా ఆమె అన్నారు. ఒక ఇంటర్వ్యూలో ఆమని ఈ చిత్రాల గురించి, ఇతర సినీ అనుభవాల గురించి పంచుకున్నారు.. ఆమె మాట్లాడుతూ.. శుభలగ్నం సినిమా సమాజంలో ఎంతో ప్రభావం చూపిందని, తన కెరీర్‌కు అది ఒక మలుపు అని పేర్కొన్నారు. ఆ సినిమాలో గయ్యాళి పాత్రను పోషించడం తన నిజ జీవిత స్వభావానికి భిన్నమని, కానీ నటిగా ఆ పాత్రను ద చేయాల్సి వ చ్చిం ద´ ని తెలిపారు. ఈ చిత్రం ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా ప్రజలు గుర్తుంచుకుంటారని, ఇది ఒక సూపర్ డూపర్ హిట్ ఎవర్ గ్రీన్ సినిమా అని ఆమని అన్నారు. దర్శకుడు కృష్ణారెడ్డి కూడా ఇటీవల ఈ చిత్రాన్ని చూసి మరోసారి తన నటనను ఎంతగానో ప్రశంసించారని ఆమని గుర్తుచేసుకున్నారు.:కూడుకున్నదని ఆమని అన్నారు. ఈ సినిమాలో ఎక్స్ప్రెషన్స్, లోతైన భావోద్వేగాలు ఎక్కువగా ఉండేవని, వాటిని పలికించడానికి ఎంతో శ్రమించాల్సి వచ్చిందని తెలిపారు. కొన్నిసార్లు గ్లిసరిన్ వాడకుండానే ఏడిచి, ఆ సన్నివేశాల తర్వాత తీవ్రమైన తలనొప్పి వచ్చేదని, మానసికంగా అలసిపోయేదాన్నని పేర్కొన్నారు. ఆ పాత్రలో కన్నీళ్లు, భావోద్వేగాలు ఎక్కువని, అయితే అవి ప్రేక్షకుల మనసులను హత్తుకున్నాయని అన్నారు. మావిచిగురు సినిమాలో "మాట ఇవ్వమ్మా చెల్లి" పాటతో పాటు, తన భర్తను, కుటుంబాన్ని చూసుకోమని కోరే మాట్లాడు, సన్నివేశాలు ఎంతో మందిని కదిలించాయని చెప్పారు.డబ్బింగ్ విషయంలో, శుభలగ్నం, మావిచిగురు రెండు చిత్రాలకు సీనియర్ నటి సరిత డబ్బింగ్ చెప్పారని ఆమని వెల్లడించారు. శుభలగ్నంలోని పాత్ర లోతును అర్థం చేసుకొని, సరిత రెండు రోజులు సమయం తీసుకొని డబ్బింగ్ చెప్పారని తెలిపారు. డబ్బింగ్ ఆర్టిస్టులు కేవలం డైలాగ్స్ చెప్పి వెళ్లిపోతారని, కానీ నటులే తమ పాత్రలకు డబ్బింగ్ చెప్పుకోవడం వల్ల భావోద్వేగాలు, చిన్న చిన్న ఎక్స్ప్రెషన్స్ మిస్ అవ్వవని ఆమె అభిప్రాయపడ్డారు. సరిత వంటి ఆర్టిస్ట్ తన ఫీలింగ్స్‌ను, నటనను అర్థం చేసుకొని డబ్బింగ్ చెప్పడం గొప్ప విషయమని కొనియాడారు.






## ఇరుముడిలో మెగా పవర్ స్టార్ పవర్ ఫుల్ రోల్.. క్లారిటీ ఇచ్చిన దర్శకుడు

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఇరుముడి'. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం గ్లింప్స్, ట్రైలర్, పాటలతో ఇప్పటికే భారీ అంచనాలు రేకెత్తించింది. ఆగస్టు 21న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ప్రేక్షకులకు ఎమోషన్స్, యాక్షన్‌తో కూడిన డిఫరెంట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించబోతుంది. ఈ సందర్భంగా దర్శకుడు శివ నిర్వాణ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. అలాగే ఈ సినిమా గురించి వస్తున్న కొన్ని రూమర్స్ పై ఆయన క్లారిటీ ఇచ్చారు.సషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ రూమర్స్ పై దర్శకుడు నిర్వాణ క్లారిటీ ఇస్తూ.. లేదండి. అది సోషల్ మీడియా ప్రచారం మాత్రమే. రామ్ చరణ్ గారు అయ్యప్ప భక్తులు. ఆయనకు ఆ వైబ్ వుంటుంది. బహుశా అభిమానులు అలా కోరుకున్నారేమో. కానీ ఇందులో చరణ్ గారు కనిపిస్తారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. ఈ సినిమా రామ్ చరణ్ గారికి నచ్చాలని కోరుకుంటున్నా అని అన్నారు దర్శకుడు శివ.ఇరుముడి ప్రమోషనల్ కంటెంట్ గురించి శివ మాట్లాడుతూ.. ఈ సినిమాలో మొత్తం మూడు లేయర్స్ ఉంటాయి. ఒకటి అయ్యప్ప స్వామి మాల నేపథ్యం, అలాగే ఫ్యామిలీ, మరొకటి క్రైమ్ యాంగిల్. ప్రమోషన్స్ కూడా ఆ కంటెంట్‌కు తగ్గట్టే ప్లాన్ చేసుకున్నాను. ఆ ప్లాన్ ప్రకారం ఈ సినిమాకు సంబంధించి ప్రతి ఒక్క విషయాన్ని రివీల్ చేసుకుంటూ వచ్చాము. ట్రైలర్ దగ్గరికి వచ్చేసరికి సినిమాలో ఏముందనేది ఇప్పుడు అందరికీ క్లారిటీ వచ్చింది. ప్రతి ఒక్కరూ సినిమాలో ఏముందో చూడడానికి ప్రిపేర్‌గా ఉన్నారు. ఆ అంచనాలను సినిమా ఖచ్చితంగా అందుకుంటుంది. ఎప్పుడైనా ఎవరూ టచ్ చేయని పాయింట్ చెప్తున్నప్పుడు ఒక యాక్టర్ చేస్తే ఒకలా ఉంటుంది. అదే స్టార్ చేస్తే దాని రీచ్ మరోలా ఉంటుంది. అయ్యప్ప స్వామిమాల నేపథ్యం, అందులో ఫ్యామిలీ, అలాగే కొత్త సెటప్. ఇలాంటి కథని రవితేజ గారి లాంటి స్టార్ హీరోతో చేసినప్పుడు ఆ కథ ప్రతి ఇంటికి చేరుతుంది అని శివ నిర్వాణ చెప్పుకొచ్చారు.

## ఫ్యాన్స్ గెట్ రెడీ.. యశ్ 'టాక్సిక్' మూవీ అడ్వాన్స్ బుకింగ్ ఎప్పటినుంచంటే



రాకింగ్ స్టార్ యష్ నటించిన 'టాక్సిక్' సినిమా విడుదలకు కౌంట్‌డౌన్ మొదలైంది . గ్యాంగ్‌స్టర్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులందరూ ఈ సినిమాను చూసేందుకు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో టాక్సిక్ సినిమా రిలీజ్ కు సంబంధించి ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ ఆగస్టు 21 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. శుక్రవారం నుంచి అన్ని భాషల్లోనూ బుకింగ్‌లు ప్రారంభమవుతాయని సినిమా వర్గాలు తెలిపాయి. త్వరలోనే ఈ విషయంపై టాక్సిక్ దర్శక నిర్మాతలు ఒక అధికారిక ప్రకటన చేయనున్నారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన 'టాక్సిక్' సినిమాలో భారీ తారాగణం ఉంది. హీరో యశ్ సరసన కియారా అద్వానీ ప్రధాన కథానాయికగా జత కట్టింది. అలాగే నయనతార, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి, తారా సుతారియా వంటి అందాల తారలు కూడా ఈ సినిమాలో నటిస్తున్నారు. అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్, అమిత్ తివారీ సహా పలువురు విదేశీ నటీనటులు కూడా నటిస్తున్నారు.కేవీఎన్ ప్రొడక్షన్స్, యష్ మాన్‌స్టర్ మైండ్స్ సంస్థలు సంయుక్తంగా టాక్సిక్ చిత్రాన్ని నిర్మించాయి. రవి బస్రూర్, తనిష్క్ బాగ్చి, ఫహీమ్ అబ్దుల్లా ఈ మూవీకి సంగీతం అందిస్తున్నారు. కొన్ని పాటలకు విశాల్ కూడా సంగీతం అందించారు.. ఇక ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ ట్రైనర్ ఆగస్టు 26న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో ఈ సినిమా ప్రమోషన్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన కంటెంట్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ముఖ్యంగా ఇటీవల రిలీజైన టాక్సిక్ ట్రైలర్ కు యూట్యూబ్ లో సాలిడ్ రెస్పాన్స్ వస్తోంది. ఇక సినిమా ప్రమోషన్లలో భాగంగా నేషనల్ మీడియా ఛానెళ్లకు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు యశ్. తద్వారా తన సినిమాను మరింతగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నాడు. ఇక టాక్సిక్ సినిమాలో యశ్ తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తుండడం మరింత ఆసక్తికరంగా మారింది.

## ఆ సినిమా ఫ్లాప్‌తో నా ఆలోచన పూర్తిగా మారిపోయింది



ఒక సినిమా ఫ్లాప్ అయినప్పుడు అది దర్శకుల ఆలోచనలను, సినిమా తీసే విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఆ సినిమాను అనౌన్స్ చేశారు ఆర్జీవీ. ఇక ఆర్జీవీ చేసే వ్యాఖ్యలు సంచలనంగా మారుతుంటాయి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆర్జీవీ మాట్లాడుతూ.. ముఖ్యంగా, ఒక ఫెయిల్యూర్ తర్వాత తన దృక్పథం ఎలా మారిపోయిందో ఆయన ఆసక్తికరంగా వివరించారు. సినిమా విజయం కేవలం స్టార్ కాంబినేషన్లపైనే ఆధారపడదనే వాస్తవాన్ని ఆయన వివరించారు.ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. "బాహుబలి" సినిమా నిర్మాణ సమయంలో శివగామి పాత్ర కోసం మొదట శ్రీదేవికి ఆఫర్ వచ్చిందని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అయితే, ఒక పెద్ద స్టార్ ను తీసుకురావడం వలన అయ్యే ఖర్చులు, ఇతర అంశాల కారణంగా శ్రీదేవిని కాకుండా రమ్యకృష్ణను ఎంచుకోవలసి వచ్చిందని రాజమౌళి పేర్కొన్నారు. చివరకు, రమ్యకృష్ణ ఆ పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్ర కోసమే ఆమె పుట్టారన్నంత అద్భుతంగా నటించారని ఆర్జీవీ గుర్తుచేశారు.సరైన పాత్రకు సరైన నటుడిని ఎంచుకోవడం చాలా ముఖ్యమని వివరించారు. ఒక సినిమా ఫ్లాప్ తర్వాత తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠాలలో ఇది



## ఓటీటీలోకి వచ్చేస్తున్న చెన్నై లవ్ స్టోరీ.. స్ట్రీమింగ్ ఎప్పుడు.? ఎక్కడంటే.

ఫస్ట్ లవ్‌ను సరికొత్తగా ఆవిష్కరిస్తూ, హృదయాన్ని హత్తుకునే కథనంతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'చెన్నై లవ్ స్టోరీ' ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ఈ రొమాంటిక్ డ్రామా ఆగస్టు 21న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది. హృదయాన్ని హత్తుకునే కథనం, మనసుకు హాయినిచ్చే సంగీతం, ఆకట్టుకునే నటీనటుల పెర్ఫార్మెన్స్‌తో థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించిన ఈ సినిమా రూ.60 కోట్లకు పైగా గ్రాస్‌ను సాధించింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. రవి నంబూరి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి రవి నంబూరి, సాయి రాజేష్ నీలం స్క్రీన్‌ప్లే అందించారు. సాయి రాజేష్ కథను అందించగా.. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్లపై ఎస్‌కేఎన్, సాయి రాజేష్ నీలం ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. చెన్నై సిటీ బ్యాగ్రౌండ్‌లో రూపొందిన ఈ కమింగ్ ఆఫ్ ఏజ్ రొమాంటిక్ డ్రామా ఇద్దరు యువ హృదయాల చుట్టూ తిరుగుతుంది. ఫస్ట్ లవ్‌లోని ఉత్సాహం, అమాయకత్వం, ప్రేమలో ఎదురయ్యే బాధలను దాటుకుంటూ వారు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారు. ఈ క్రమంలో ఒకరినొకరు తెలుసుకోవడంతో పాటు.. ఎదిగే క్రమంలో తమను తాము తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యమని

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224